VISALA ANDHRA VIJAYAWADA PHONE No. 376

701174

విశాలాంధ్ర

* 4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టరు నెం. A 20

సంపుటి 12 | విజయవాడ * 7 మే 1962 * సోమవారం [సంచిక 31

స్త్రీల సౌందర్యాతిశయమునకు వలయు
కంచి * ధర్మవరం బెంగుళూరు బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2

ప్రధాని నెహ్రూ ప్రసంగంపై అన్నాదురై వింత వ్యాఖ్య

మదురై, మే 6

ప్రత్యేక ద్రవిడనాడును ఏర్పాటుచేయాలన్న తన ప్రసంగంపై ప్రధాని నెహ్రూ రాజ్యసభలో చేసిన విమర్శలో, ఆ డిమాండును పూర్తిగా నిరాకరించడం జరగలేదని ద్రవిడ మున్నేట్ర కజగం నాయకుడు, రాజ్యసభ సభ్యుడు శ్రీ సి. యన్. అన్నాదురై నేడు వ్యాఖ్యానించారు.

ఎన్నికలనొక 'ఫార్సు'గచేసే పాలకవర్గపార్టీ అక్రమవిధానాలు

ఫలితాలను తమ కనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వయంత్రాంగం వినియోగం

అట్లాంటిక్ కూటమి కౌన్సిల్ కి అమెరికా అణ్వాయుధాలు

ఏథెన్స్, మే 6

అట్లాంటిక్ సైనిక కూటమి రక్షణ అవసరాలకు కావలసిన అణ్వాయుధాలను, కూటమి కౌన్సిల్ కి అందజేయడానికి అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. అణ్వస్త్రాలను ప్రయోగించే జలాంతర్గాములను కూడా అందజేయ నిశ్చయించింది.

అమెరికా ప్రభుత్వపు ఈ నిర్ణయానికి అట్లాంటిక్ కూటమి కౌన్సిల్ తన హర్షాన్ని ప్రకటించింది.

జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో పశ్చిమ రాజ్యాలు అవలంబించిన వైఖరికి కూడా హర్షం తెలిపింది.

రాజేంద్రప్రసాద్ స్టాంపులు

న్యూఢిల్లీ, మే 6

రాష్ట్రపతి పదవినుండి విరమించుకుంటున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్ గౌరవార్థం ఈ నెల 13వ తేదీన తంతి తపాలాశాఖ ఆయన బొమ్మతో ప్రత్యేక స్టాంపులను జారీచేయనుంది. పదిహేను నయాపైసల స్టాంపులను మాత్రమే జారీ చేస్తారు.

అల్జీరియా జనవాక్య సేకరణ

జూలైలో అని వినికిడి

పారిస్, మే 6

అల్జీరియా సర్వస్వతంత్రంగా ఉండాలా లేక ఫ్రాన్స్ తో కలిసి ఉండాలా అన్న సమస్యపై అల్జీరియాలో జనవాక్య సేకరణ జూలైలో జరుప నిశ్చయించారని, ఫ్రెంచి అధ్యక్షుని కార్యాలయానికి సన్నిహితంగా ఉన్న వారివలన తెలుస్తూంది.

అల్జీరియాలోని తాత్కాలిక కార్యవర్గం ఈ నిర్ణయం చేసిందని తెలుస్తూంది. తేదీ ఇంకా ఖచితంగా నిర్ణయం కాలేదు. ఈ జనవాక్య సేకరణ సాధ్యమయినంత త్వరలో జరగాలని ఫ్రాన్సు అధ్యక్షుడు డిగోల్ అభిమతమని కూడా తెలుస్తూంది.

దక్షిణ వియత్నామ్‌లో గెరిల్లా దాడులు

సైగాన్, మే 6

వేయి మంది "కమ్యూనిస్టు అనుకూల గెరిల్లాలు దక్షిణ వియత్నామ్ లోని ఫిన్ ఫేండ్ రాష్ట్రంలోని కొన్ని కేంద్రాలపై దాడి చేశారని అధికారులు ప్రకటించారు.

విజయనగరం శ్రీ పేర్ల వారిసత్రం దుస్థితి

విజయనగరం, మే 4

విజయనగరంలో కీ. శే. శ్రీ పేర్ల రామమూర్తిశాస్త్రిగారు ఒక ధర్మసత్రం కట్టించారు. ఇందులో సుమారు 15-20 గదులువున్నవి. శ్రీ రామమూర్తిగారు బ్రతికి వున్నంతకాలం ధర్మసత్రంగానే వినియోగపడింది. వారు చనిపోయి సుమారు 15 ఏళ్లు కావస్తున్నది. అప్పటినుండి ఈ సత్రమును కొందరు స్వార్థపరులైనవారు గోదాములకు, కుటుంబాలకు అద్దెలకు ఇచ్చి సత్రం యొక్క ఉపయోగం ప్రజలకు లేకుండా చేస్తున్నారు. అయినా స్థానిక ఆర్యవైశ్య సంఘం పెద్దలుగాని, ఇతరులుగాని, దేవాదాయశాఖ కమిషనరుగాని ఈ సత్రం విషయంలో ఏమాత్రం పట్టించుకోలేదు. (వి వి

మదురై, కోయంబత్తూరు జిల్లాలలో పెద్ద గాలిదుమారం

మద్రాసు, మే 6

గత గురువారంనాడు మధురై, కోయంబత్తూరు జిల్లాలలో వీచిన గాలి దుమారంవలన కలిగిన నష్టాలను మద్రాసు శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యం. కల్యాణసుందరం నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. మే 7వ తేదీన సభ వాయిదాపడేముందు ఈ విషయమై ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తుందా అని అడిగారు.

సభా నాయకుడు శ్రీ యం. భక్తవత్సలం ఈ విషయమై త్వరగా రిపోర్టులు సేకరిస్తామని, మే 7వ తేదీ రెవిన్యూ మంత్రి ఒక ప్రకటన చేయవచ్చునని అన్నారు.

మధురై కోయంబత్తూరుల నుండి గురువారం నాడు అందిన సమాచారం ప్రకారం, ఈ గాలి దుమారం వలన పట్టణాలలో బాగా నష్టం కలిగిందని టెలిఫోన్ తీగలు తెగిపోయాయని తెలుస్తున్నది. మధురై చిత్తిరై ప్రదర్శనలో వ్యవసాయశాఖవారి స్టాలు బాగా నష్టపడిందిట.

బొంబాయి రేవులో అగ్ని ప్రమాదం

బొంబాయి, మే 6

బొగ్గుతో నిండివున్న "సెయింట్ జాన్" అనే గ్రీకునౌకలో అగ్ని ప్రమాదం నేడు సంభవించింది. ఈ నౌక గేట్ వే ఆఫ్ ఇండియా వద్ద ఆగివున్నది. నౌకా సిబ్బంది ఒక గంటలో నిప్పు ఆర్పివేశారు. ఎవరూ మరణించలేదు. సరుకుల కేమాత్రం నష్టం కలిగిందీ ఇంతవరకు అంచనా తేలలేదు. బొంబాయి రేవు ట్రస్టువారు పరిశీలనలు జరుపుతున్నారు.

వ్యాపారస్తులు సాంఘిక, విద్యా సంస్థలకు విరివిగా విరాళాలిచ్చి తమ సంపదను సంఘానికి వినియోగపడేలా చూడవలసినదిగా మహారాష్ట్ర గవర్నరు డా॥ పి. సుబ్బరాయన్ తాతా ఇన్స్టిట్యూట్ లో మాట్లాడుతూ గత శనివారం నాడన్నారు.

నూతనరాష్ట్రపతి ప్రమాణ స్వీకార ఉత్సవవివరాలు

న్యూఢిల్లీ, మే 6

మే 13వ తేదీన నూతన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతులు పార్లమెంటు సెంట్రల్ హాలులో పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించిన వివరాలను గురించి ఇక్కడ ప్రకటించారు.

నూతన రాష్ట్రపతి పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తరువాత పదవి విరమించుతున్న మాజీ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ కు "భారతరత్న" బిరుదును ప్రదానం చేస్తారు.

ఈ ఉత్సవ కార్యక్రమం యింతకు ముందుమాదిరిగే ఉదయం 8-30 గంటలకు జరుగుతుంది. మంత్రులు, పార్లమెంటు సభ్యులు దౌత్య ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరవుతారు.

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, నూతనంగా ఎన్నికైన రాష్ట్రపతి పార్లమెంటు భవనానికి రాష్ట్రపతి భవనంనుండి ఊరేగింపుగా వస్తారు. దారికి ఇరువైపులా సైనికులు నిలబడి శాల్యూట్ చేస్తూవుంటారు.

పార్లమెంటు భవనం వెలుపల రాష్ట్రపతి అంగరక్షకులు జాతీయ శాల్యూట్ చేస్తారు.

ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వ్యక్తి, ప్రధానమంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్ సభస్పీకర్ మాజీ రాష్ట్రపతికి, నూతన రాష్ట్రపతికి ద్వారంవద్ద స్వాగతం చెపుతారు.

ఆ తరువాత ఇరువురూ ఊరేగింపుగా సెంట్రల్ హాలులో ప్రవేశిస్తారు. జాతీయ గీతం పాడిన తరువాత ఎన్నికల కమిషన్ నుండివచ్చిన లాటును హోమ్ శాఖ కార్యదర్శి చదివి రాష్ట్రపతిగా ఎన్నికైన వ్యక్తి పేరును ప్రకటిస్తారు. అప్పుడు నూతన రాష్ట్రపతి పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు. నూతన రాష్ట్రపతి పదవిని స్వీకరించినట్లు సూచనగా 31 శతఘ్నులు ప్రేలుస్తారు.

వెనువెంటనే ఉప రాష్ట్రపతి పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు.

ఆ తరువాత నూతన రాష్ట్రపతి క్లుప్తంగా ప్రసంగించి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కు "భారతరత్న" బిరుదు ప్రదానం చేస్తారు. పదవీ విరమణ చేస్తున్న రాష్ట్రపతి క్లుప్తంగా ప్రసంగిస్తారు.

ఆ పిమ్మట రాష్ట్రపతి, పదవీ విరమణ చేసున్న రాష్ట్రపతి, రాష్ట్రపతి భవనానికి వచ్చి సైనిక వందనం స్వీకరిస్తారు.

సాయంత్రం రాష్ట్రపతి విందు చేస్తారు. ఆ దే రోజు సాయంత్రం డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రత్యేక రైలులో పాట్నాకు బయలుదేరి వెడతారు. ఆయన వెంట మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా వెడతారు.

స్పెయిన్‌లో సమ్మెపోరాటం

మాడ్రిడ్, మే 5

ఉత్తర స్పెయిన్ లోని అస్టూరియా మొదలైన మూడు పారిశ్రామిక రాష్ట్రాలలోను కార్మికులు సమ్మెచేస్తున్నారు. ఈ వేళ కూడా సమ్మె కొనసాగుతూంది. ఈ ప్రాంతాల్లో ఫ్రాంకో నియంత అత్యవసర పరిస్థితుల చట్టాన్ని అమలు జరిపినప్పటికీ కూడా కార్మికులు వెనుదీయడంలేదు.

సమ్మెలో మొత్తం అరవైవేల మంది కార్మికులు పాల్గొంటున్నారని తెలుస్తూంది.

సమ్మెదారులపట్ల సానుభూతిసూచకంగా, రాజధాని మాడ్రిడ్ నగరంలో చిన్న చిన్న విద్యార్థి దళాలు నేడు ప్రదర్శనలు చేశారు.

వచ్చే విద్యా సంవత్సరంలో కేరళలో విద్యాస్థాయిని పెంపొందించే సమస్యను పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

జైపూర్‌లో మరొక ఇరవైమంది అరెస్టు

జైపూర్, మే 6

పోడు సాగు చేసుకుంటున్న గిరిజనులపై ప్రభుత్వం పెట్టిన కేసులను ఉపసంహరించుకునేలా చేయడానికి ఒరిస్సాలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రారంభమయిన సత్యాగ్రహం సందర్భంలో నిన్న జైపూర్ లోనూ కోరాపుట్ జిల్లాలోని నౌరంగపూర్ లోనూ మరొక ఇరవైమందిని అరెస్టు చేశారు. మూడురోజులుగా సాగుతున్న ఈ సత్యాగ్రహంలో ఇప్పటికి 155 మంది అరెస్టయ్యారు.

రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనడానికి డి. ఎం. కె. నిరాకరణ

మద్రాసు, మే ,

మద్రాసు శాసనసభలోను, పార్లమెంటులోను వున్న ద్రవిడ మున్నేట్ర కజగం సభ్యులు సోమవారంనాడు జరుగబోయే రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనరని మద్రాసు అసెంబ్లీలో కజగం నాయకుడు శ్రీ నెడుంచెజియన్ నేడిక్కడ ప్రకటించారు.

మద్రాసు అసెంబ్లీలో ఈ పార్టీకి 50 మంది సభ్యులున్నారు. లోక్ సభలో ఏడుగురు రాజ్యసభలో ఒక్కరు వున్నారు.

ఆరుగురు రౌడీల అరెస్టు

గుంతకల్లు మిల్లుకాలనీపై దాడి చేసినందుకు

గుంతకల్లు, మే 6

భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధంగా ఉన్న నేషనల్ టెక్స్టైల్ వర్కర్స్ ఫ్రంట్ కార్మికులు రౌడీలు ఏప్రిల్ 29 రాత్రి ఎం రాముడు నాయకత్వాన మారణాయుధాలు ధరించి టెక్స్టైల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు నివసిస్తున్న నూలుమిల్లు కాలనీపై దాడి చేశారు.

ఈ సందర్భంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాయకత్వాన పోలీసు దళం అక్కడికి వెళ్ళింది. నేషనల్ టెక్స్టైల్ వర్కర్స్ ఫ్రంట్ కు చెందిన ఆరుగురు రౌడీలను అరెస్టు చేశారు. వారిని గుత్తి సబ్ జైలుకు పంపించారు. ఇప్పుడు రిజర్వు పోలీసులు నూలుమిల్లు ప్రాంతంలో కాపలా ఉన్నారు. (వి వి.)

[illegible] పరంజ్యోతిగుట్ట [illegible] ప్రాంతానికి ప్రతాప్ నగర్ అని పేరు మార్చవలసినదిగా హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వారికి ఒక మెమొరాండం సమర్పించారు.

చైనాతో సంప్రతింపులకూ, ఆగ్నేయ ఆసియా కూటమి సభ్యత్వానికి వైరుధ్యం లేదట

పాక్ మంత్రి వివరణ

రావల్పిండి, మే 6

చైనాతో పాకిస్తాన్ ఇరుగుపొరుగు సత్సంబంధాలను అభివృద్ధి చేసుకోవడమూ, ఆగ్నేయ ఆసియా కూటమిలో పాకిస్తాన్ సభ్యత్వం కొనసాగడమూ, పరస్పరం పొసగని విషయాలేమీ కావని పాక్ విదేశాంగ మంత్రి మంజూర్ ఖాదిర్ నేడొక పత్రికా గోష్ఠిలో అన్నారు.

పాక్-చైనా సరిహద్దు సంప్రతింపులెప్పుడు ఎలా జరిగేదీ వివరాలన్నీ నిర్ణయమవుతున్నాయనీ, త్వరలో వీటిని ప్రకటిస్తామనీ ఆయన తెలిపారు. [illegible] పాకిస్తాన్ రక్షణ కింద ఉన్న ప్రాంతాల సరిహద్దు విషయం గురించే ఈ సంప్రతింపులు జరుగుతాయని ఆయన అన్నారు.

(పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంతో తప్ప పాకిస్తాన్ కీ, చైనాకూ మధ్య సరిహద్దులేదు)

ఆగ్నేయాసియా కూటమి ప్రధానంగా చైనాకు వ్యతిరేకంగా ఉద్దేశించినదేకదా, ఇప్పుడు చైనాతో సరిహద్దు సంప్రతింపులకు అంగీకారం కుదుర్చుకొని, దానితో ఇరుగు పొరుగు సత్సంబంధాలను అభివృద్ధి చేసుకోజూస్తున్న పాకిస్తాన్ ఇక ముందు ఆగ్నేయాసియా కూటమిపట్ల పాకిస్తాన్ వైఖరి ఎలా ఉంటుందని విలేకరులు అడిగారు.

ఆగ్నేయాసియా కూటమి, పశ్చిమాసియా కూటమి (సెంటో), రక్షణ సంస్థలు మాత్రమే అనీ, దురాక్రమణ ప్రమాదం ఉన్నంతకాలమూ, ఆ రెండు కూటముల ఉనికి సార్థకమే అనీ, మంజూర్ ఖాదిర్ జవాబు చెప్పారు.

సరిహద్దు విషయమై చైనాతో జరిగే సంప్రతింపుల్లో "ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం" (ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వం) కూడా పాల్గొంటుందా అని విలేకరులు అడిగారు.

ఆ ప్రశ్న ఇప్పుడప్పుడే అడగవలసినది కాదని ఖాదిర్ జవాబు చెప్పారు.

"ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్ని" గుర్తించాలా వద్దా అన్నది, వచ్చే మాసంలో ఏర్పడనున్న కొత్త పాక్ మంత్రివర్గం తేల్చవలసిన సంగతని, ఆయన మరొక ప్రశ్నకు జవాబు చెబుతూ అన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఐరాసలో తాను ప్రస్తుతం తలపెట్టిన ప్రయత్నం విఫలమయినప్పటికి, పాకిస్తాన్ ప్రయత్నిస్తూనే ఉంటుందని ఆయన అన్నారు.

మరొక దేశాన్ని కూడా మధ్యవర్తిగా పెట్టుకొని భారతదేశంతో ద్విపక్ష సంప్రతింపులకు పాకిస్తాన్ సిద్ధమని కూడా ఆయన అన్నారు. అయితే, ఇటువంటి సంప్రతింపులు అసలు సమస్యను ప్రక్కకు మళ్ళించే స్థితి ఉంటే వాటివల్ల ఉపయోగం ఏమీ ఉండదన్నారు.

కాశ్మీర్ భారతదేశంలో భాగమే అని భద్రతా సంఘ సమావేశంలో సోవియట్ ప్రతినిధి నొక్కి చెప్పడం గురించి ప్రస్తావించి, ఇది అనుకున్న విషయమే అని అన్నారు. పాకిస్తాన్ వాదన న్యాయమైనదని సోవియట్ ముందు ముందు గుర్తించగలదని ఆశిస్తున్నామన్నారు.

పశ్చిమాసియా కూటమి (సెంటో) పట్ల బ్రిటన్, అమెరికాల వైఖరికి పాకిస్తాన్ అసంతృప్తి తెలిపిందని వెలువడిన వార్తలను విలేకరులు ఖాదిర్ దృష్టికి తెచ్చారు. ఆ కూటమిపట్ల పాకిస్తాన్ ఆసక్తి తగ్గిపోయిందా అని అడిగారు.

ఆ సంస్థపట్ల పాకిస్తాన్ కు మొదట నుండీ వున్న వైఖరిలో మార్పేమీ

(మిగతా 4వ పేజీలో)

వెనిజులాలో రాజ్యాంగ రక్షణలు తాత్కాలికంగా రద్దు

కారకాస్, మే 6

కారుపానో నగరంలోని సైన్యం తిరుగుబాటు చేయడంతో వెనిజులాలో రాజ్యాంగం దత్తం చేసిన రక్షణలనన్నిటినీ తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ విషయాన్ని వెనిజులా అధ్యక్షుడు రోములో బెటన్ కోర్ట్ గత రాత్రి రేడియో ప్రసంగంలో తెలిపారు.

నావికా కాప్టెన్ మోలినా నాయకత్వం కింద తిరుగుబాటు చేసిన సైనికులు కారుపానో నగరాన్నీ, దాని నౌకాశ్రయాన్నీ ఆక్రమించుకున్నారు.

వెనిజులా తీరంపైనున్న ఈ నగరంపై ప్రభుత్వ సాయుధ బలాలు నాలుగు వైపులనుండీ చుట్టుముట్టుకొన్నాయి. ప్రభుత్వ యుద్ధ విమానాలు కారుపానో నౌకాశ్రయంపై బాంబులు వేశాయి. ఈ తిరుగుబాటులో విదేశాలేవీ జోక్యం కలిగించుకోకుండా జాగ్రత్తపడేందుకే ఇలా బాంబులు వేశామని ప్రభుత్వాధికారులు తెలిపారు. తిరుగుబాటుదారులకు క్యూబాలోని కాస్ట్రో ప్రభుత్వం నుండి ఏమయినా సహాయం లభిస్తుందేమో అన్న అనుమానంతో నే ప్రభుత్వం ఇలా చేసిందని ప్రభుత్వాధికారి ఒకరు విలేకరులకు తెలిపారు. ఈ విమాన దాడిలో తిరుగుబాటుదారులు కొంతమంది చనిపోయారు కూడా.

మంత్రివర్గ అత్యవసర సమావేశం జరిగిన తరువాత ఈయన విలేకరులతో మాట్లాడారు.

అధ్యక్షుడు రోములో గత రాత్రి చేసిన రేడియో ప్రసంగంలో, తిరుగుబాటు దారులు తెలవారేలోగా లొంగిపోవాలనీ, లేకపోతే తెలవారుజాము నే ప్రభుత్వ బలాల దాడికి సిద్ధపడాలనీ హెచ్చరించారు. కారుపానో నగరాన్ని నలుగు వైపులనుండి చుట్టుముట్టామని కూడ అన్నారు. నగరానికి తొమ్మిది మైళ్ళ దూరంలో ఒకచోట ప్రభుత్వ సేనలూ తిరుగుబాటు దళాలూ తలపడ్డాయట కూడా. తిరుగుబాటుకి పద్నాలుగు మంది సైనికోద్యోగులు నాయకత్వం వహించారు. వీరంతా "వామపక్ష తీవ్రవాదపార్టీకు చెందినవా"రని ప్రభుత్వవర్గాలవారి ప్రచారం.

రాజధాని కారకాస్ లో కూడా, నిన్న సాయంత్రం కార్మిక పేటల్లో అలజడి ప్రారంభమయింది. అక్కడక్కడ మంటలుకూడా బయలుదేరాయి. నగరం మధ్యలో ఒక బస్సుని తగులబెట్టారు.

నూనె పరిశ్రమకు పేరుమోసిన వెనిజులా దేశానికి 1959 నుండి రోములో బెటన్ కోర్ట్ అధ్యక్షుడుగా ఉంటున్నారు. దేశంలో "తీవ్రవాద చర్యల"ను అరికట్టడంకోసం అంటూ ఈ మధ్య నవంబరులో కొన్ని అత్యవసర శాసనాలను అమలుజరిపారు.

తిరుగుబాటునాయకుని అరెస్టు?

కారుపానో నగరంలో తిరుగుబాటు దారులతో పోరాడుతూన్న ప్రభుత్వ సేనలకు, తిరుగుబాటు నాయకుడు కాప్టెన్ జీసస్ మోలినా పట్టుబడ్డాడని ప్రభుత్వాధికారులు ఒక వార్త ప్రకటించారు.

ప్రజాస్వామ్య సంరక్షణ సదస్సులో నిశితవిమర్శ

న్యూఢిల్లీ, మే 6

జనరల్ ఎన్నికలు తమకు అనుకూలంగా ఫలితాలనిచ్చే విధంగా పాలకవర్గ పార్టీ ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ వినియోగించుకొంటున్నదని నిశితంగా విమర్శించుతూ ఇక్కడ జరుగుతున్న ప్రజా స్వామ్య సంరక్షణ సదస్సు ఒక తీర్మానం చేసింది.

ఈ సదస్సుకు సోషలిస్టు పార్టీ, ముస్లింలీగు, ద్రవిడ మున్నేట్ర కజగం, స్వతంత్రపార్టీ, అకాలీదళం, భారతీయ జనసంఘం ప్రతినిధులు హాజరయ్యారు.

జార్ఖండ్ పార్టీ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ జయపాల్ సింగ్ అధ్యక్షత వహించారు.

అకాలీదళం అధ్యక్షుడు మాస్టర్ తారాసింగ్ సదస్సుకు వచ్చారు. గాని మాట్లాడలేదు.

అనేక నియోజక వర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులకు అనుకూలంగా ఫలితాలను తారుమారు చేశారని ఆ తీర్మానంలో ఆరోపించారు. ఈ అక్రమ పద్ధతుల మూలంగా అసలు ఎన్నికలే ఒక 'ఫార్సు'గా తయారైనాయని ఆ తీర్మానంలో విమర్శించారు.

ఆ తీర్మానంలో ఇంకా ఇలా వుంది: మన రాజ్యాంగ వ్యవస్థను నాశనం చేసే ఇలాంటి తీవ్రమైన పరిస్థితులను పాలకవర్గం కల్పించినందుకు ఈ సదస్సు ఆందోళన వెల్లడించుచున్నది. అత్యంత ప్రజాతంత్ర విరుద్ధమైన, దురగ్రహపూరితమైన పద్ధతులను అధికారంలో వున్న పార్టీవారు ఉపయోగించడంపట్ల వ్యతిరేకంగా దేశంలోని బాధ్యతాయుతమైన ప్రజలందరినీ సమీకరించవలసిన ఆవశ్యకత వుంది.

అఖిలభారత ప్రాతిపదికపై యింకా వివరాలను సేకరించవలసిందిగా ఈ సదస్సు ప్రజాస్వామ్య సంరక్షణ కమిటీని ఆదేశించింది. ఇలాంటి అక్రమాలు యిక ముందు జరగకుండా ఖచ్చితంగా అరికట్టేందుకు అవసరమైన పథకాలను సూచించవలసిందిగా కూడా కమిటీని సదస్సు కోరింది.

మరో తీర్మానంలో అధికారంలో వున్న పార్టీ అనుసరించే ప్రజాతంత్ర వ్యతిరేక చర్యలను ప్రతిఘటించడానికి ఐక్య ప్రతిపక్షం ఏర్పడాలన్న ఉద్యమం అభివృద్ధి చెందుతున్నందుకు సదస్సు తన సంతృప్తిని వెల్లడించింది. పార్లమెంటులో వివిధ పార్టీలు ఇదేవిధంగా వ్యవహరించి, ఓటర్ల కోర్కెలకు ప్రాతినిధ్యం వహించాలని సదస్సు విజ్ఞప్తి చేసింది.

సదస్సు తన మూడో తీర్మానంలో కార్యనిర్వాహక శాఖను, న్యాయశాఖను పూర్తిగా వేరుచేయడానికి సత్వర చర్యలను తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. జనరల్ ఎన్నికలకు ఆరు నెలలముందుగా మంత్రులు తమ పదవుల నుండి విరమించాలనీ, ఆ కాలంలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని ఆ తీర్మానంలో కోరారు.

లౌకిక ప్రజాస్వామ్యం సరిగా అమలు జరిగేందుకు కుల, మత తత్వాన్ని అన్ని రూపాలలోను తుదముట్టించాలంటూ కూడా ఒక తీర్మానంలో స్పష్టం చేశారు.

సదస్సుకు హాజరైన వారిలో శ్రీ మణిరాం బగ్రీ (యస్. పి.) శ్రీ బి. కె. గైక్వాడ్ (యస్ పి) అఖిల భారత ముస్లిం లీగు అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ (యస్ పి) కేరళ శాసన సభా మాజీ స్పీకర్ శ్రీ సి. హెచ్. మహమ్మద్ కోయా (యస్. పి) శ్రీ బలరాజ్ మధోక్, శ్రీ కపూర్ సింగ్ (యస్ పి.) హర్యానా, లోక్ సమితి అధ్యక్షుడు శ్రీ షేర్ సింగ్, పంజాబు కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ [illegible]లాల్, అఖిల భారత శాంతి సమితి అధ్యక్షుడు పండిత సుందర్ లాల్, పంజాబు స్వతంత్రపార్టీ నాయకుడు సర్దార్ ఉదాంసింగ్ నాగోకే, ద్రవిడ మున్నేట్ర కజగం ప్రతినిధి శ్రీ చెరియన్ వున్నారు.

మరో ఇద్దరు కేంద్ర సహాయ మంత్రులు

మరో పది మంది డిప్యూటీ మంత్రులు కూడా కొత్తగా నియామకం

న్యూఢిల్లీ, మే 6

ప్రధాన మంత్రి సలహాపై నేడు రాష్ట్రపతి కేంద్రంలో ఇద్దరు సహాయ మంత్రులను మరో పదిమంది డిప్యూటీ మంత్రులను నియమించారు.

ఇరిగేషన్ విద్యుత్ శాఖ సహాయ మంత్రిగా శ్రీ ఓ. ఎ. అలగేశన్, ఆహార, వ్యవసాయశాఖ సహాయ మంత్రిగా శ్రీ రామసుభాగ్ సింగ్ లు నియమింపబడ్డారు.

కొత్తగా ఈ క్రింది పదిమంది డిప్యూటీ మంత్రులుగా నియమించబడ్డారు

శ్రీ డి. ఆర్. చావన్-రక్షణమంత్రిత్వశాఖ; శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్-ప్రణాళికశాఖ, శ్రీమతి మరగతం చంద్రశేఖర్-దేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, శ్రీ జగన్నాథరావు-వర్క్సు; హౌసింగ్, సప్లయి; శ్రీ శ్యామ్ నాథ్-సమాచార, బ్రాడ్ కాస్టింగ్ శాఖ, డాక్టర్ డి. యస్. రాజు-ఆరోగ్యశాఖ; శ్రీ దినేష్ సింగ్-విదేశాంగ వ్యవహారాలు; బిభుదేంద్రమిశ్రా-న్యాయశాఖ; బి. భగవతి-ఆహార, కమ్యూనికేషన్సు; శ్రీ శ్యామధర్ మిశ్రా-కమ్యూనిటీ డెవలప్ మెంటు, పంచాయతీరాజ్, సహకారం.

చక్కెర పనివారి సమాఖ్య రాయబారం

హైదరాబాద్, మే 6

ఆంధ్రప్రదేశ్ చక్కెర పనివారి సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. వి. గిరి, ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. ఎస్. శాస్త్రి, ఎం భావనాచారిగార్లు కార్మిక శాఖామంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి వద్దకు రాయబారం వెళ్ళారు. చక్కెర వేతన నిర్ణాయక బోర్డు సిఫార్సుల ప్రకారం పనివారల స్కేల్సు, గ్రేడ్సు విచారణ జరపడానికై త్రైపాక్షిక కమిటీని వేయాలని, సెంట్రల్ ట్రిబ్యునల్ అపరేటర్సుకు కూడ గరిష్ఠ భృతిని యివ్వాలని కోరారు. తూర్పు గోదావరి జిల్లాలోని సర్వారాయ సుగర్సులో వేజ్ బోర్డు సిఫార్సులు అమలు గూర్చి, తీసివేయబడిన కార్మికులను పనిలోనికి తిరిగి పెట్టించుట గూర్చి, అసిస్టెంటు లేబర్ కమిషనర్ చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంవల్ల న్యాయ విచారణకు త్వరితంగా పంపించాలని, లేకపోతే అచ్చట పారిశ్రామిక అశాంతికి కారణం కావచ్చని తెలిపారు. తణుకులోని పారిశ్రామిక కార్మికుల స్థితిగతులను గూర్చి, మేనేజిమెంటు అక్రమాలగూర్చి దర్యాప్తు జరపడానికి ఎంక్వయిరీ కోరకు పంపించ గోరారు.

మంత్రి సమాధానమిస్తూ, చక్కెర, టెక్స్టైలు పరిశ్రమలలో త్రైపాక్షిక కమిటీలను ప్రభుత్వం త్వరలో నే నిర్మించబోతున్నదని, సర్వారాయ

◆◆◆

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 6

విజయవాడలో నేడు 104 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది.

◆◆◆

అల్లూరి సీతారామరాజు పేరుమీదుగా మన్యంలో నిలిచివున్న విప్లవచిహ్నాలు

సీతారామరాజు మన మధ్య భౌతికంగా లేరు; కాని ఆయన ఆశయాలు, ఆదర్శాలు మనలను ఉత్తేజ మొనర్చుతూనే వుంటాయి. మానవుణ్ణి మానవుడు దోచుకొనే ఏ కఠోరమైన దుర్వ్యవస్థను నిర్మూలించాలని, సిరిసంపదలతోకూడిన ఏసమతా రాజ్యం స్థాపితం కావాలని ఆయన స్వాతంత్ర్యపోరాటం నడిపారో - అట్టి రాజకీయస్వాతంత్ర్యం మనకు వచ్చింది. కాని ఆయన ఆశయాలు మన్యంలోనే కాదు; దేశంలోనే ఇంకా అమలుజరుపవలసి వున్నాయి. ఆరీతిగా ఆయన ఆశయాలు నాటివలె, నేటికీ మన ఉత్తేజానికి కారణమవుతున్నవి. ఆయన వీరమరణం చెందిన 38వ వార్షికోత్సవసందర్భంగా శ్రీ పడాల రామారావుగారు ఆయన చరిత్రను మూగభాషలో తెలియజెప్పే విప్లవ చిహ్నాలను గురించివ్రాసిన ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం. -సం

నేనే జిల్లాకు వెళ్ళినా, ప్రతివారూ సీతారామరాజు పితూరీ గురించి ఎన్నో ప్రశ్నలు వేస్తూ ఆ మహా విప్లవమూర్తి పితూరీని నడిపిన ఆ మన్యాన్ని దర్శించ కుతూహలం వెళ్ళబుచ్చుతున్నారు. అలా దర్శించాలనుకొనే వారికి, ఆంధ్రసింహుని స్మారకోత్సవం ప్రారంభమైన యీ 7వ తేదీని కొన్ని పవిత్ర విప్లవ స్థావరాలను దృష్టికి తేగలమనుకున్నాను.

వెళ్ళండి! వీరుల ఆత్మలూ, ఏరుల ఆత్మలూ అతి పవిత్రమైనవి సీతారామరాజు ఆత్మ ఆ మన్యంలోనే విహరిస్తోంది ఆ పవిత్రప్రాయసాగరములో మునిగి పుణ్యాత్ములు కండి!

వెంట వెంటనే మీ ప్రయాణం - తూర్పు కోస్తానుండి ప్రారంభించండి! విశాఖపట్నంలోని, వాల్తేరు స్టేషనులో బండి ఎక్కండి! పడమరగా ప్రయాణించండి! [illegible] ప్రసిద్ధి చెందిన అనకాపల్లి దాటాక, నర్సీపట్నం రైలు స్టేషనుతగుల్తుంది! అక్కడే దిగండి ఈ స్టేషనుకూ, వూరికీ సంబంధం లేకపోయినా [illegible] బ్రిటిషు ధూర్తులు ఆనాటి సీతారామరాజు విప్లవాన్ని అణచడానికి సైన్యాలను దించడానికి మధ్యలో మన్యం గుండెలపై తుపాకిలా, యీ స్టేషన్ను నిర్మించారు ఇక్కడనుండి అసలు నరసీపట్నం గ్రామానికి బస్సు వెళుతుంది. బస్సు నరసీపట్నంలో ఎక్కడ ఆగుతుందో, అక్కడే నిలచి ఎదురుగా చూడండి! అక్కడే వున్నాయి - సీతారామరాజు విప్లవ ధాటికి భస్మీభూతులైన బ్రిటిషు సైనికుల సమాధులు!

ఆ సమాధుల్లో నరరక్షకులని ప్రసిద్ధి [illegible] బ్రిటిష్ సేనానులు కవర్డు, హైటరుల సమాధులుకూడా వున్నాయి

వాటిని చూడగానే మీ ఒడలు గగుర్పొడుస్తుంది. సీతారామరాజు ఆంధ్రసింహుడని శ్రీ [illegible] వారు ఎందుకు పిలిచారో తెలుస్తుంది! ఆఫ్రికా ఎడారి యుద్ధాల్లో, ఆఫ్ఘన్ పర్వత పోరాటాల్లో కాకలు తీరిన ఆ సేనానులను [illegible] మహావాది, సీతారామరాజు స్వాతంత్ర్య విప్లవ జ్వాలలకు ఆహుతై పోయారు అదో ప్రముఖమైన ఘట్టం ఇంగ్లండు లోని బ్రిటిషు సింహాసనం ప్రక్కను [illegible] దాకా ఆ సంఘటన గురించి తరువాత చెప్పుతాను

ఆ సమాధుల్ని చూశాక, అదే నరసీపట్నంనుండి చింతపల్లికి పోయే రోడ్డు వుంది దీనినే చింతపల్లి ఘాటు రోడ్డు అంటారు. సీతారామరాజు నడిపిన మహాయుద్ధ విప్లవానికి యీ రోడ్డే అది కూడా [illegible] వుంది ఆనాటి కూడెం తాలూకా తాసీల్దారు బాస్టియన్, ఆ ఘాటు రోడ్డును [illegible] పేరుతో కాంట్రాక్టు తీసుకున్నాడు. మన్యం పల్లెల్లో అశేష కోయ కూలీ ప్రజలంతా నడిఎండలో మొగడుకరిగి, ముల్లులాంటి రాళ్ళకు కాళ్ళు [illegible], నెత్తురు కారుతున్నా [illegible] కొండలను తమ రెండు బలంతో బద్దలుగొట్టి అఘాటురోడ్డు నిర్మాణంలో పనిచేశారు. ఆ కూలీకు యీ బాస్టియను రోజుకు 0-6-0 కూలి ఇచ్చేవాడు [illegible] బట్వాడాల వేళలో [illegible] ఆ కూలి ఇవ్వక, సరిగ్గా పనిచేయడం లేదని [illegible] డబ్బు [illegible], అందులో సగం కూలి ఎగ్గొట్టేవాడు "ఇదేం దోపిడి?" అని అడిగినందుకు ఒకరోజు, ఆనాటి రోడ్ల ఓవర్సీరు సంతానంపిళ్ళే, చేతుకున్న [illegible] చావగొట్టాడు. కొండ రాళ్ళను బట్టలువిప్పి మానాల్లో కారం కూడా కొట్టించాడు. ఆ బాధలు భరించలేక ఆ కోయప్రజలు సీతారామరాజు కాళ్ళపై "శరణు! అని పడ్డారు

ఇప్పుడు రండి, ఆ నరసీపట్నాన్ని అనుకుని ధారకొండ వున్నది. ఇది చాలా విశాలమైన కొండ. నిమ్మగడ్డ ప్రక్క గముకొండవద్ద అంతమవుతుంది ఈ గముకొండకు పెద్ద చరిత్ర వుంది. అదీ తరువాత చెప్పుకుందాం.

ఆ ధారకొండ పైననే ఆనాడు సీతారామరాజు తపస్సు చేసేవాడు అక్కడికే ఆ ప్రజలు వచ్చి శరణు కోరారు.

కృష్ణదేవి పేటలో రాజు

కారు కొండ కోరడానికి వచ్చిన రెండేళ్ళకుముందే మన సీతారామరాజు నర్సీపట్నానికి పదిహేనుమైళ్ళ దూరంలోవున్న కృష్ణదేవి పేటలో ఆ వూరిపెద్ద శ్రీ చిటికెల భాస్కరరావు గారి [illegible] అక్కడే వున్న నీలకంఠేశ్వరాలయంలో మకాం పెట్టాడు ఇప్పటికీ ఆ ఆలయం అక్కడ వుంది. అది దాటాక, కాస్త లోపలికి వెళ్ళితే నిమ్మగడ్డకు పోయే రోడ్డు వుంది. కృష్ణదేవిపేట దాటాక, మైదానంలో ఆ రోడ్డుకు కుడివైపున అమరవీరుడు అల్లూరి సీతారామరాజు సమాధి వుంది ఆ ప్రక్కనే సీతారామరాజుకు కుడి భుజంగా, సీతారామరాజు స్థాపించిన ఎడాదివరకూ మన్యంలో తన సంసారంతో సహితం రహస్యంగా [illegible] నిత్య పోరాటం చేస్తూ బాహాబాహీపోరాటంలో వీరమరణంపొందిన గాము గంటందొర సమాధి వుంది. అక్కడ [illegible] కొంటున్నారు! ఇక్కడే గత సంవత్సరం స్మారకోత్సవాలు జరిగినప్పుడు, మన యిక్కడి పటణాల్లో జాతరలు లా చేస్తూ అలా ఆ మన్యవాసులు, కుటుమ్మూళ్ళు, పటుబట్టలు ధరించి, [illegible] నైవేద్యంగా మామిడి [illegible] యీ సమాధులముందు సమర్పించారు.

ఆ నాడు తెలుగు విప్లవయిన అల్లూరికి ఒక్కసారి వందన మాచరించి, బయటికొచ్చి చూడు! కనుమాపు దూరంలో రెండేళ్ళ [illegible] వుంది ఇక్కడే కొంతకాలం సీతారామరాజు ఆశ్రమం పెట్టుకొని [illegible], [illegible] దగర వుండి కొని మన్యవాసులకు సేవ చేసేవాడు.

ఇప్పుడిక బయలుదేరండి! ఒక ఫర్లాంగు నడచినవెళ్ళగానే ధార్ కొండ శిఖరం తగులుతుంది. అది పూర్వం ఋషుల నివాసస్థానముట! అటువంటి చోటునే సీతారామరాజు కోరుకున్నాడు. పులులు సైతం ఆయన చుట్టూ కుక్కలా తిరిగేవని ప్రసిద్ధి ఇక్కడే ధూమధూమ మండుతున్న అగ్నిహోత్రం చెంత సీతారామరాజు కూర్చొని కాళీపూజ చేసేవాడట! ఆ హోమానికి దరిదాపులోనికి సాధారణ మానవుడు వెళ్ళలేకపోయేవాడు - అందుకే మన [illegible] ఉజ్వల భద్రకాళీ ఉపాసకుడని, మహిమాన్వితుడని పేరు వచ్చింది

శ్రీ పడాల రామారావు

ప్రధానకార్యదర్శి సీతారామరాజు స్మారకోత్సవ సంఘము

గాము మల్లుదొర

అక్కడకు 4 మైళ్ళలో అదే రోడ్డుకు 'నడింపాలెం' అనే గ్రామం వుంది. ఇక్కడే నేటికి, సీతారామరాజు ఎడంభుజంగా పనిచేసిన గాము మల్లుదొర వున్నాడు అరవై ఏళ్ళు దాటినా ఆయన కండబలం తగ్గలేదు. విప్లవ ఆవేశం చల్లారలేదు. ఆయనతో మాట్లాడితే, పితూరీ కాలంలో తను ఎంత [illegible] చెబుతాడు [illegible] తానొక్కడే ఎత్తుకొని, మోసుకొచ్చి కూపులోంచి, 4 ఫర్లాంగుల దూరంలో వున్న బండిపై పారేసేవాడట! ఇప్పుడా మన అనారోగ్యంగా వున్నాడు. [illegible] తనను చుట్టుముట్టి [illegible] పోరాడి, ఆనాడు పట్టుబడిపోగా, బ్రిటిషు ప్రభుత్వం ఆయనను అండమానులో బంధించింది. 13½ ఏండ్లు శిక్ష ననుభవించిన విప్లవ వీరాగ్రేసరుడు ఆయనకు ప్రణామం చేసి, నిమ్మగడ్డకు బయలు దేరండి! అక్కడకు నిమ్మగడ్డ మూడు మైళ్ళు సీతారామరాజు పితూరీలో సేనానిగా పనిచేసిన వీరన్న పడాలు వారసులు ఇక్కడే వున్నారు.

ఆ గ్రామానికి వెనుకనుండి ధార్ కొండా, ఎడమవైపునుండి గాము కొండా వచ్చి అక్కడ కలుస్తాయి.

కవర్డు హైదర్ల వధ

ముందు చెప్పాకే - చరిత్ర ప్రసిద్ధమైన సంఘటన యీ గాముకొండ పై జరిగిందని, భయపడకండి — అదేమిటో చెబుతాను;

ఆ 24-9-1922, ధార్ కొండ, గాముకొండ కలిసే యీ చోటులో పెద్ద లోయ వుంది కవర్డు, హైటరులు సైన్యాలతో రావడమే తడవుగా, గాముకొండ శిఖరంపై ఒకబండ చాటున [illegible], గాము సోదరులు ఈ యుద్ధంలో [illegible] తుపాకులతో కాల్చివేశారు వెంటనే ఆ సేనానుల శిరసాలు, రెండు ఫర్లాంగుల లోతున్న ప్రక్కలోయలోకి దొర్లిపోయాయి. తెల్ల ప్రభుత్వానికి మతులూ, గతులూ కూడా చెదిరిపోయాయ్ ఆవెన్వెంటనే మరో సంఘటన జరిగింది. ఆ శరీరాలను మామూలు సైనికాధికారులకు తీసుకెళ్ళే ధైర్యం లేకపోతే, నాటి విశాఖ పోలీసు [illegible] అయిన ఆర్మితేజ విశాఖపట్నం నుండి, "కేస్" అనే ఆఫీసరునూ పెద్ద సైన్యాన్నీ వెనుక వేసుకొచ్చి అతడు కూడా ఆ శవాలను తీసుకువెళ్ళలేకపోయాడు. అటు పిమ్మట సీతారామరాజు "చచ్చిన వారిపై పగ [illegible], జాలితలచి, ఆ శవాలను ఉపసంహరిస్తే, ఆ శరీరాలు కదిలాయి ఈ సంఘటన [illegible] తెలుగువాడు లేడు

బాల్యంలో సీతారామరాజు

ఈ లోయలోనే సీతారామరాజు [illegible] అపూర్వ [illegible] వెళ్ళడం ఇప్పటికీ అసాధ్యమే [illegible] గాముకొండ శిఖరంపై తూటాపడ్డ తెల్లని చెట్టు వుండగా ఆ లోయలో [illegible] లోయలోని రాతిబండపై [illegible] అసలు అక్కడకు కాంతి రావడానికి అవకాశం లేదు [illegible] సూర్యరశ్మిని [illegible] ఆ కాంతిని మన వాసులు భద్రకాళి మహిమ అంటారు అయితే [illegible] ఆకుల సందులనుండి వచ్చే సూర్యరశ్మి ఆ కాంతికి కారణం.

మొదటి దాడి

ఆ కొండలకు వెనుకనే చింతపల్లి వుంది. మీరు ఇదివరకే [illegible]. సీతారామరాజు మొట్టమొదట కొట్టిన పోలీసుస్టేషన్ ఇదే దానికి కొద్దిమైళ్ళ దూరంలో "ఒంజేరి" వున్నది. ఇక్కడ చరిత్రాత్మకమైన "[illegible]" యుద్ధం జరిగింది. [illegible] చేసిన ఏనుగులతో ప్రయాణం [illegible] "బెనన్ హేక్" [illegible] పితూరీ దార్లపై దాడిచేసి, విఫలుడై శృంగభంగం చెందిన గ్రామమిది.

ఇక వెనుదిరిగిరండి! కృష్ణదేవి పేటకు! సీతారామరాజు దాడిచేసిన 28– –22) పోలీసుస్టేషన్లలో ఇక్కడిదొకటి వుంది. ఏటి ప్రక్క చింతల తోపులోకి వెళ్ళి చూడండి - ఆ మొండిగోడలు ఇప్పటికీ కనబడతాయ్.

కృష్ణదేవు పేటనుండి, ఇటు ఏలేశ్వరం వైపుకు బస్సు ఎక్కండి! దారిలో 'ఏడొంపుల ఘాటీ' తగులుతోంది. ఏ బస్సు ఈ ఘాటీ ఎక్కినా కొబ్బరికాయలు కొట్టకుండా ఎక్కదు. చాలా ప్రమాదకరమైన వంపులవి. ఆ ఏడు వంపులలోనే సీతారామరాజు అనుచరులు, బ్రిటిష్ ప్రభుత్వం, ఆ చిన్న మన్యంలో [illegible] శాసనం పెట్టి [illegible] రాకుండా చేసినప్పుడు, ప్రభుత్వ అహోర బళ్ళను ఎదురొడ్డి దోచుకున్నారు. దోచుకొని చీకటిలో మాయమై పోయేవారు. అంత విచిత్రమైన పితూరీరక్షణ ఘాటీ అది కాకినాడ నుండిగాని, రాజమండ్రి నుండి గాని, మన్యంకృష్ణదేవి పేట వెడితే తగుల్తుంది ఘాటీ! తప్పక బస్సుదిగి చూడండి! [illegible] జాగ్రత్త చెబుతాయ్!

రాజు వీరమరణం

అది దాటి కొద్దిదూరం రాగానే మళ్ళీ రోడ్డు ప్రక్క "రాజేంద్రగిరిపల్లె" తగులుతుంది పూర్వం అక్కడో పల్లె వుండేది దానిని బ్రిటిషువారు తగలబెట్టారు ఇప్పుడది సీతారామరాజు త్యాగచిహ్నంగా వెలసింది ఈ పాలెం ప్రక్కనే [illegible] ఈ పుంతకు రెండు మైళ్ళ దూరంలోవున్న 'మంప' అనే గ్రామంలోనే సీతారామరాజు ఏటిలో స్నానం చేస్తుండగా, "గోడాల్" అనే సైనికాధికారి సైన్యంతో [illegible] బంధించాడు అయితే సీతారామరాజు ఒక చీటీ పంపి, స్వచ్ఛందంగా దొరికి పోయాడన్న [illegible]. బంధించి, ఊరిబయట యీ పుంత వద్దకు సులకమంచానికి కాళ్ళు చేతులు కట్టి తీసుకువస్తుండగా, ఎవడో మూర్ఖ సేనాని అన్నాడు —" మంత్రాలు తెలిసిన రాజు మాయమై పోవచ్చని. నిజమేమో అని కిరాతకుడు గోడాల్ పుంత ప్రక్కనున్న చెట్టుక్రింద సీతారామరాజును కాల్చివేశాడు నిర్దాక్షిణ్యంగా! ఇప్పటికీ ఆనాటి చెట్టు మాను అక్కడే తన కథ వచ్చేవారికి చెప్పడానికి నిలిచి వుంది!

అక్కడనుండి, అదే రోడ్డున [illegible] రాజవొమ్మంగివుంది పూర్వం సీతారామరాజు యీ సేషను పై దాడి చేశాడు ఇప్పుడా పోలీసేషను లేదు గాని దాని అవశేషాలున్నాయ్. ఈ దాడిలోనే అదే సేషన్లో బంధింపబడివున్న 1917 లాగరాయి పితూరీ ముదాయి వీరయ్యదొర దొరికాడు! "పాలం పుట్టా" అంటూవుండే వన్నె కరకండ మల్లు [illegible] లేవదీసిన పితూరీ అది. గత సంవత్సరం పేరూ, ప్రఖ్యాత కళానిపుణులు శ్రీ ఎస్. టి. రామారావు గారి సోదరుడు శ్రీ [illegible] గారు [illegible] పోలీసు వారు స్వాగతమిచ్చారు.

ఇక్కడనుండి, అడ్డతీగలకు పోదాం! కొండలకు పాముల్లా ప్రాకిన పితూరీదార్లయితే, రాజవొమ్మంగి నుండి అడ్డతీగల కొండలపై నుండి [illegible] బస్సుపై వస్తున్నాం [illegible] ఏలేశ్వరం వచ్చి అక్కడ అడ్డతీగల బస్సు ఎక్కాలి, ఏలేశ్వరానికి అడ్డతీగల 16 మైళ్ళు వుంటుంది ఈ అడ్డతీగలకు 1881 నుండీ ఒక చరిత్ర వుంది. 1881లో ద్వారబంధాల చంద్రయ్య, ఇక్కడి పోలీసు స్టేషనులో చొరబడగా, బ్రిటిషు వారు ముట్టుముట్టారు. మూడు రోజులు మహోగ్రపోరాటం జరిగింది. మళ్ళ 1922లో సీతారామరాజు ఇక్కడే దాడిచేశాడు ఈ దాడిలో సీతారామరాజు [illegible] విశాఖ జిల్లాకలెక్టరు "బ్రేకన్" స్వయంగా సేనతో వచ్చి, మధ్యదారిలోనే పలాయనం చిత్తగించాడు

తపస్సుకొండ

ఈ అడ్డతీగలను అనుకొనే, ఇటు మల్లవరం [illegible], అటు [illegible] అంతమయ్యే "తపస్సుకొండ" వుంది సీతారామరాజును [illegible] వ్యవసాయానికని భూమి యిచ్చింది - [illegible] కాని సీతారామరాజు సాగించింది - విప్లవ వ్యవసాయం! దాన్ని సాగిస్తూ ఆయన ఈ కొండపైనే తపస్సు సాగించేవాడు. అందుకే దీనికి "తపస్సుకొండ" అనే పేరు వచ్చింది. ఈ కొండప్రక్క 'మల్లవరం [illegible]'లోనే శ్రీ సత్యం గారు ఇప్పుడు సీతారామరాజు పేరు పై గ్రంథాలయం పెట్టి నడుపుతున్నారు. సేవకూడా చేస్తున్నారు.

దీని తరువాత మీరు అడ్డతీగల వచ్చి, ఏలేశ్వరం మీదుగా, లోనికి బస్సుఎక్కి వెడితే దారిలో అన్నవరం తగులుతుంది. శ్రీ సత్యనారాయణస్వామికి ప్రసిద్ధమైన దేవళం యిక్కడ వున్నది. పడాలుతో, గాము సోదరులతో మన రాజు [illegible]

సీతారామరాజు తల్లి

ఈ సంగతి తెలిసి, కాకినాడనుండి తక్షణం మిలిటరీ లారీలు వచ్చినవి ఈ లోగా సీతారామరాజు, స్నానం చేసి, స్టేషను రికార్డును నాశనం చేసుకొని సత్యనారాయణ స్వామిని దర్శించడం జరిగింది ఆ కొండ దిగి వచ్చేటప్పుడు విశాల ప్రజాసామాన్యం [illegible] కొందరు తమ పిల్లలను రాజు పాదాలపై పడవేసి దీవెనలు పొందిన ఘటనలూ, తమ పిల్లలకు సీతారామరాజు పేరు పెట్టుకున్న ఘటనలూ వున్నాయి. ఆహా! ఆదివ్యనామంలో ఎంతటి ఆవేశం!

ఇంతలో కాకినాడనుండి మిలటరీ వచ్చేటప్పటికి, ఆయన ఎలా అదృశ్యుడైపోయాడో అందరికీ ఆశ్చర్యాన్ని కలుగజేసింది.

ఇక్కడే ఒక కాంగ్రెసు నేతకుడు (శ్రీ [illegible]) వచ్చి కాంగ్రెసు అహింసా తత్వాన్ని విడనాడి, సీతారామరాజు ప్రమాణం చేసి, ఆ సేనలో చేరిపోయాడు. ఆ పేరున [illegible] రాజు తరువాత అండమాను జైలులో మగ్గిపోయాడు

అహింసా సూత్రంపై రాజు అభిప్రాయం

ఇక్కడే మరో సంఘటన కూడా జరిగింది ఆంధ్రపత్రిక విలేకరి సీతారామరాజును కలుసుకొని ఇంటర్వ్యూ చేశాడు ఆ ఇంటర్వ్యూ పత్రికలో [illegible] ఆ ఇంటర్వ్యూలో సీతారామరాజు తాను గాంధీజీ అహింసా సూత్రాలను వ్యతిరేకిస్తానని, సత్యాగ్రహ పోరాటాల ద్వారా గాక, సాయుధవిప్లవం ద్వారానే స్వాతంత్ర్యం సాధించగలమని [illegible] వెల్లడించాడు

అప్పటికి గాని, సీతారామరాజు ఆశయాలు లోకానికి వెలడి కాలేదు. సీతారామరాజు ఏ ఆశయాల కోసం [illegible] ఆ ఆశయాలు ప్రధానంగా స్వాతంత్ర్యం వచ్చినది. అయినా ఆయన ప్రజలకు సుఖ సంపదలు చేకూర్చే ఉజ్వల సమతా రాజ్యం రావలెనన్నది దానికోసం [illegible] ఎడతెరిపిలేని కృషి ఇంకా మిగిలివున్నది.

మన్యంలో సీతారామరాజు పేరిట మిగిలివున్న యీ కొన్ని స్మారక చిహ్నాల నైనా దర్శించి తెలుగుప్రజలు, వాటి నుండి ఆవేశం పొంది సిరిసంపదలు చేకూరే సమతా రాజ్యంకోసం పోటు పడతారని, సీతారాముని ఆశయాలను నెరవేరుస్తారని విశ్వసిస్తున్నాను.

సూచన: ఇంకా అనేక విప్లవచిహ్నాలు మన్యంలో వున్నాయి. స్థలాభావం వల్ల కొన్ని మాత్రమే తెలియజేస్తున్నాను. ఇంకో అవకాశం వచ్చినప్పుడు వాటినికూడా చెబుతాను — పడాల

అమెరికా కమ్యూనిస్టులపై నిర్బంధానికి నిరసన

విజయవాడలో సంతకాల సేకరణ

విజయవాడ, మే 8

అమెరికా కమ్యూనిస్టు పార్టీని [illegible] ప్రభుత్వపు ఏజెంటుగా రిజిస్టరు చేసుకోవాలని నిర్బంధిస్తున్న అమెరికా ప్రభుత్వ చర్యకు నిరసన తెలియజేస్తూ అమెరికా కమ్యూనిస్టు నాయకులైన గస్‌హాల్, బెంజమిన్ డేవిస్‌లపై నిర్బంధాలను తొలగించవలసిందిగా డిమాండు చేస్తూ విజయవాడలో సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు. 'అమెరికా రాయబారి, చాణక్యపురి, న్యూఢిల్లీ'కి ఉత్తరపత్రాలుగా ఇవ్వాళ కొన్ని పిటీషన్లు పంపించారు.

అంబత్తూరు సమీపంలో 490 ఎకరాల స్థలంలో ఒక పారిశ్రామిక వాడను నిర్మించాలని మద్రాసుప్రభుత్వం నిశ్చయించింది.

అమరవీరుడు

అల్లూరి సీతారామరాజా!
నీకు జోహారు ఓ ఆంధ్రతేజా!
దేశభక్తిని కేవి దివ్యశక్తిని చూపి
తెల్లవారల గుండె తల్లడిల జేశావు ॥అ॥
ఇనుడస్తమించని ఇంగ్లీషురాజ్యాన్ని
ముప్పతిప్పలు పెట్టి మున్నీట ముంచావు ॥అ॥
తెలవారలపాలి తోకచుక్కయ్యావు
నలవారల పాలి వేగుచుక్కయ్యావు ॥అ॥
నీ వుంటివో లేవో నిజ మెరుగమయ్యా
నీ ఋణంబును తీర్చలేము నిజమయ్యా ॥అ॥
నీ యడుగుజాడనే నడిచేము నిజముగా
నీవు కార్చిన వేడినెత్తురులు సాక్షిగా ॥అ॥

"రుద్రవీణ"

నెల్లూరు పింగాణీఫ్యాక్టరీ పునరుద్ధరణావశ్యకత

పరిశ్రమల మంత్రికి మేనేజింగ్ డైరెక్టర్, వర్కర్స్ యూనియన్ కార్యదర్శి విజ్ఞప్తి

నెల్లూరు మే, 8

పదివత్సరం నుండి మూతపడిన నెల్లూరు పింగాణీఫ్యాక్టరీని వెంటనే పునరుద్ధరించి, [illegible] ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎల్. సి. మదన్, వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ [illegible] రామకోటయ్యగారు ఇక్కడ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలమంత్రి దృష్టికి తెచ్చారు.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ డాక్టరు యం. యన్. [illegible] నెల్లూరుకువచ్చిన సందర్భంలో నేటి ఉదయం జిల్లాలోని చిన్న చిన్న పరిశ్రమదారులు, పారిశ్రామిక సహకార సంస్థలవారు చాలామంది తమ పరిశ్రమలు, తమ సొసైటీలు [illegible] గురించి మంత్రికి విజ్ఞప్తులు సమర్పించారు. ఈ సందర్భంలో జరిగిన [illegible] ఎక్స్‌పర్ట్ [illegible] వర్కర్సు సొసైటీ వారు [illegible] ఏర్పడుతున్న యిబ్బందులను వివరించారు. అనేక విధాలుగాను, సొసైటీవారు, చేపల పరిశ్రమ వారు, [illegible] ప్రభుత్వ సహాయం తగినంతగా లేని కారణంగా ఏర్పడుతున్న యిబ్బందులను నివేదించుకొన్నారు. ఈ అన్నివిషయాలను పరిశీలించి, తగు సహాయం చేయడానికి ప్రయత్నిస్తానని మంత్రి చెప్పారు

పది సంవత్సరాల క్రితం మూతపడియున్న నెల్లూరు పింగాణీ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎల్. సి. మదన్, వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ పసుమర్తి రామకోటయ్యగార్లు ఫ్యాక్టరీని వెంటనే పునరుద్ధరించవలసిన ఆవశ్యకతను గూర్చి వివరిస్తూ రెండు మెమోరాండాలు సమర్పించారు నెలకు 18 ట్రక్కుల "బి" గ్రేడు బొగ్గు తప్పనిసరిగా సరఫరా చేయడం, పింగాణీ పూర్తిపూరిత వస్తువులపై ఎక్సైజు డ్యూటీ తీసివేయడం అనే రెండుపనులు చేయడానికి ప్రభుత్వం అంగీకరించినచో [illegible] తాము ఒకటి-రెండు మాసాలలో ఈ ఫ్యాక్టరీని నడపడానికి సిద్ధంగా వున్నామని మదన్ గారు చెప్పారు. ఒక్క ఏడాదినుండి నిరుద్యోగంతోను, ఆకలితోను నానా అగచాట్లు పడుతున్న మూడువందల మంది నిపుణులైన కార్మిక కుటుంబాల రక్షణకు నెల్లూరులో గల ఒకే ఒక్క ఈ భారీ పరిశ్రమ పునరుద్ధరణ బాధ్యతను ప్రభుత్వంగాని సెట్ ఫైనాన్స్ కార్పొరేషన్ గాని తీసుకొని ఈ ఫ్యాక్టరీని వెంటనే నడుప వలసిన ఆవశ్యాన్ని గూర్చి శ్రీ రామకోటయ్య గారు తమ మెమోరాండంలో వివరించారు. ఈ విషయంలో [illegible] ప్రభుత్వ సిరమిక్ ఎక్స్‌పర్టు, జిల్లా కలెక్టరుగారు ఈ ఫ్యాక్టరీని పునరుద్ధరించవలసిన అవసరాన్ని గురించి చెప్పారు నిజంగా యిది కొంత ఆందోళన కలిగించుతున్న సమస్యే నీ, ఈ విషయంలో తాను చేయగలిగినంత సహాయం చేస్తానని మంత్రి సమాధానం చెప్పారు.

అంతకుముందు కొందరు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, మన రాష్ట్రం ప్రజలలో వ్యవసాయక మనస్తత్వమే కనుపిస్తుంది గాని డబ్బు కలిగిన వారు కూడా పరిశ్రమల స్థాపనకు పూనుకోవడంలేదని మంత్రి అన్నారు. అప్పుడు ఒక విలేకరి "మద్రాసులాంటి రాష్ట్రాలు పెద్ద పెద్ద పరిశ్రమలను స్థాపించుకుంటూ ఎంతో ముందంజ వేస్తున్న సందర్భంలో మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ఏమాత్రం పూనుకోవడంలేదే" అని చెప్పగా "అది సరికాదు భారీవిద్యుత్ కర్మాగారం నిర్మించుచున్నాం కదా" అని మంత్రి అన్నారు.

ఇంత విశాలమైన ఆంధ్రదేశంలో పరిశ్రమల స్థాపన విషయంలో ప్రభుత్వం తగినంత కృషి చేయడంలేదని పత్రికా విలేకరు లందరు గట్టిగా నొక్కి చెప్పారు దీనికి మంత్రి సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదు ఈ సందర్భంలో ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు నెల్లూరులో సహకార [illegible] మిల్లు స్థాపించే విషయం తనకేమీ తెలియదని చెప్పారు. (వి. వి.)

తుమ్మపాలెం కాల్వ స్కీం మహాసభ

మే నెల మధ్యలో జరపాలని నిర్ణయం

బాపట్ల, మే 8

బాపట్ల తాలూకా పేరి ప్రాంత వాసులు కోరుకుంటు తుమ్మపాలెం కాల్వ నిర్మాణం కొరకు కృషి చేయుటకు గాను మే మాసం మధ్యలో కాల్వ మహాసభను జరపాలని పేరి ప్రాంతీయ రైతు కార్యకర్తలు, పెద్దల సమావేశంలో నిర్ణయించారు అహ్వాన సంఘాన్ని కూడా ఎన్నుకున్నారు.

బాపట్ల తాలూకా చింతాయిపాలెంలో పేరి ప్రాంతరైతు కార్యకర్తలు, పెద్దల సమావేశం నిన్న చింతాయిపాలెం గ్రామంలో శ్రీ దొప్పలపూడి వెంకటయ్య గారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశానికి పేరి ప్రాంతం, [illegible] ప్రాంతం, [illegible] గ్రామాలనుండి 50 మంది హాజరయ్యారు ఈ సమావేశంలో బాపట్ల [illegible] శ్రీ కొమ్మి [illegible] వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ పశువులకు సైతం నీళ్ళులేక [illegible] ఇబ్బంది పడుతున్నామనీ, [illegible] నీళ్ళు మళ్ళీ తిరిగి దూరాన్నుండి తెచ్చుకోవాల్సి వస్తోందనీ [illegible] తెలిపారు. [illegible] తుమ్మపాలెం కాలువ [illegible] కట్టిగా కృషిచేయాలనీ, [illegible] తర్వాత కార్యదర్శి శ్రీ మెట్ల సుబ్బారావు గారు మాట్లాడుతూ పార్టీ తరపున ఆ [illegible] గురించి చాలా కాలంనుండి ఆందోళన చేస్తున్నదనీ, తాము ఇంజనీర్లను కలుసుకొని మాట్లాడిన సందర్భంలో 8 వేల ఎకరాలు [illegible] ఈ స్కీము క్రింద సాగవుతుందని తెలిపిందనీ, పాతిసాగు భూములు [illegible] కేవలం రు 13 లక్షలు మాత్రం ఖర్చవుతుందని తెలియజేశారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా, ఈ ప్రాంత రైతాంగమంతా ఈ సమస్యపై కలిసికట్టుగా వ్యవహరించాలని, కమ్యూనిస్టుపార్టీ కూడా గట్టిగా కృషి చేస్తుందనీ మాటఇచ్చారు

తదనంతరం ఆయా గ్రామాలనుండి వచ్చిన కార్యకర్తలు అప్పటి పరిస్థితులను వివరించారు. [illegible] ఆహ్వానసంఘం ఏర్పడింది. ఈ సంఘానికి అధ్యక్షులుగా శ్రీ పెనుమర్తి చిన్న కృష్ణంరాజు (కర్లపాలెం), కార్యదర్శిగా శ్రీ దొప్పలపూడి రాఘవయ్య, కోశాధికారిగా శ్రీ వంగులూరి రత్తయ్యగార్లు ఎన్నుకోబడారు.

ఈ మహాసభను మే నెల 15, 20 తారీఖులమధ్య జరపాలనీ శాసన సభ్యులను, పార్లమెంటు సభ్యులను ఆహ్వానించ నిర్ణయించారు.

ఈ మహాసభకు రు 500 ఖర్చవుతుందని అంచనా వేసుకొన్నారు. ఈ సమావేశంలో రు. 150 వాగ్దానాలు లభించాయి.

కమ్యూనిస్టుల అరెస్టు

నర్సాపురం మే 8

[illegible] జిల్లా నర్సాపురం పోలీసు సబ్ ఇనస్పెక్టరు కాంగ్రెసు వాదుల ప్రోత్సాహంపై ఏప్రిల్ 27వ తేదీన [illegible] పేటలో కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టుచేసి చాల్లు గ్రామాల [illegible]

కైకలూరుతాలూకా రజక మహాసభ

కైకలూరు, మే 8

కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా రజక సంఘ ప్రథమ రజక మహాసభ ఏప్రిల్ 28, 29 తేదీలలో జరిగింది. వందమంది ప్రతినిధులు హాజరైనారు.

రాష్ట్ర రజక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పెడసనగంటి శ్రీరాములు జెండా ఎగురవేశారు. శ్రీ ఉప్పిరెడ్డి నాగేశ్వర రావు గారు (కృష్ణాజిల్లా కార్యదర్శి) ప్రతినిధుల సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్ర నాయకులు శ్రీ కాసవాపు వెంకటేశ్వరరావుగారు కైకలూరు తాలూకాలో రజక సంఘాల నిర్మాణంపై రిపోర్టు యిచ్చారు. తరువాత ప్రతినిధులు గ్రామాలవారీ రిపోర్టు ఇచ్చారు.

సౌహార్ద ప్రతినిధులుగా వచ్చిన శ్రీ మునిపల్లి వీరయ్య (రాష్ట్ర రజక సంఘ కార్యదర్శి), శ్రీ లంకా గోవిందరాజులు విజయవాడ పటణ సంఘ కార్యదర్శి, శ్రీ పోలుకొండ సుబ్బారావు (ప్రదేశ్ సంఘ కోశాధికారి) అల్లూరి పూర్ణచలపతిరావు (జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి) సందేశములు యిచ్చారు కైకలూరు శాసన సభ్యులు శ్రీ కమ్మిల అప్పారావుగారుకూడా ప్రతినిధుల సభకు హాజరైనారు.

చర్చల అనంతరం శ్రీ వల్లూరు నరసింహారావు అధ్యక్షులుగా, శ్రీ కలిదిండి [illegible] ఉపాధ్యక్షులుగా, శ్రీ కలిదిండి లింగారావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ రాచాకుల [illegible] సహాయ కార్యదర్శిగా, శ్రీ పోలవరపు సీతారామస్వామి కోశాధికారి గా ఎన్నికైనారు

శ్రీ వల్లూరు నరసింహారావు వందన సమర్పణతో ప్రతినిధుల సభ ముగిసింది.

తరువాత పూరేగింపు బహిరంగ సభ జరిగాయి శ్రీ కాసవపు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర రజక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మునిపల్లి వీరయ్య సభను ప్రారంభించారు

శ్రీయుతులు అప్పిరెడ్డి నాగేశ్వరరావు, శ్రీ పెడసనగంటి శ్రీరాములు, శ్రీ అల్లూరి పూర్ణచలపతిరావు గార్లు [illegible]. తరువాత రాష్ట్ర విజ్ఞాన ప్రసాద [illegible] బొబ్బిలి యుద్ధం బుర్రకథ చెప్పారు.

వరంగల్ ఎస్.ఎన్.ఎం. క్లబ్ ప్రారంభోత్సవం

వరంగల్, మే 1

వరంగల్ పట్టణ కేంద్రంలో సముద్రాల నర్సయ్య స్మారక క్లబ్బును మునిసిపల్ పరిపాలన శాఖామాత్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య గారు యీ రోజు ప్రారంభోత్సవం జరిపారు. ప్రారంభోత్సవసభకు పట్టణ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ పి. ఉమారెడ్డిగారధ్యక్షత వహించారు.

సభలో శ్రీ సముద్రాల నర్సయ్య గారి కుమారుడు శ్రీనివాసరావుగారు క్లబ్బు నిమిత్తం వరంగల్ మునిసిపల్ ఉద్యానవనం ననుకొనివున్న మధ్యస్థానాన్ని, తమ తండ్రిగారి పేర దానం చేస్తున్నట్లు ప్రకటించారు.

ప్రముఖ బ్యాడ్‌మింటన్ క్రీడాకారులు శ్రీ కె. పి. చెన్నయ్య గారు వరంగల్ నగరం, ఇందరికీ అందుబాటులో వుండేవిధంగా, క్రీడాకారుల కనువైన కేంద్రం యింతకాలానికి లభ్యమయినందుకు తమ సంతోషాన్ని వెల్లడించారు.

క్లబ్బు కార్యదర్శి శ్రీ నర్సింహామూర్తి గారు నివేదను వినిపించారు.

మంత్రికి వరంగల్ ఛేంబర్ ఆఫ్ కామర్సువారు సన్మానం జరిపారు.

ఛేంబర్ తరఫున సమర్పించిన సన్మానపత్రంలో యీ నగరంలో నీటి కొరతగురించీ నగరం మధ్య ఖమ్మం రోడ్డుపై అండర్ బ్రిడ్జి అవసరాన్ని గురించీ ప్రస్తావించారు. తెలంగాణా ప్రాంతానికి జీవనాధారమైన పోచంపాడు ప్రాజెక్టుగురించి మంత్రి శ్రద్ధగా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి సమాధానం చెబుతూ, "చెప్పేదిచేయటం చేసేదే చెప్పటం" విధానంగా పెట్టుకున్న సంజీవరెడ్డి మంత్రివర్గంలో సభ్యుడుగా సన్మానపత్రంలోని విషయాలన్నిటికీ తాను అక్కడికక్కడ అప్పటికప్పుడు సమాధానంచెప్పగల స్థితిలో లేనన్నారు.

వరంగల్ నగరంలో నీటికొరత సమస్యగురించి, యిక్కడ ప్రస్తుతం అమలుజరుగుతున్న పథకాలలో జాప్యం ఏమైనా జరుగుతున్నదో పరిశీలించడంకోసమే తాను ముఖ్యంగా వరంగల్ పర్యటనకు వచ్చినట్లు చెప్పారు.

ఖమ్మం రోడ్డుపై అండర్ బ్రిడ్జి నిమిత్తం మునిసిపాలిటీ ఒక లక్ష 75 వేల రూపాయలు చెల్లించవలసివుందనీ ఆ విషయం త్వరలో తేలేటట్లు చూచి, బ్రిడ్జినిర్మాణం గురించి కేంద్రంతో సంప్రతించి తగు ఏర్పాటు చేయగలమన్నారు. (వి. వి.)

[illegible] పై [illegible] వేశారు.

అరెస్టు అయిన వారి పేర్లు శ్రీ [illegible] [illegible], శ్రీ [illegible], [illegible] గార్లు.

కాశ్మీర్‌పై చర్చ వాయిదా

పాకిస్తానీయుల గింజులాట

ఐరాస, మే 5

నిన్న కాశ్మీర్‌పై చర్చను భద్రతా సంఘం వాయిదా వేసిన తరువాత పాకిస్తానీలు గింజుకుంటున్నారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కొమింటాంగ్ ప్రతినిధి త్సియాంగ్ మాట్లాడుతూ ఇతర సభ్యులతో సంప్రతించిన మీదట మళ్లీ సమావేశమయ్యే తేదీని నిర్ణయిస్తానని చెప్పడం ఏమంత ముఖ్యవిషయం కాదన్నారు. కాని పాకిస్తాన్ మాత్రం మినహా, మన్నూ ఏకం చేసి అయినా సరే యీ సమావేశంలోనే ఒక తీర్మానం ప్రతిపాదింపచేయాలన్న శ్రీ కృష్ణమీనన్ కోరినట్లు ఆయనకు ఇతరత్రా చాలా పనులున్నందున వాయిదా వేయరాదని పట్టుపట్టింది.

ఈ పాలి భద్రతా సంఘం సమావేశాలలోనూ 1957 నాటికంటె ఇది ప్రశాంతంగా జరిగిందని భావిస్తున్నారు. 1957 లో సెంట్రల్ మండలి సాధారణంగా కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరపాలని భాగతదేశం ప్రకటించింది. ఆనాటికే యీ సమస్య ప్రవేశించిన యదార్థంలో చిక్కుకున్నందువల్లా, ఆగ్నేయాసియా, బాగ్దాద్ ఇప్పుడు 'సెంటో' సైనిక కూటములలో పాకిస్తాన్ చేరిపోయినందునా, భద్రతా సంఘం ఏమీ చేయలేకపోయిందని సోవియట్ దేశం ప్రకటించింది. వీటితో ముందు పశ్చిమ రాజ్యాలు తలఒగ్గవలసి వచ్చింది.

ఈసారి పాకిస్తాన్ దురాక్రమణదారని శ్రీ కృష్ణమీనన్ పునరుద్ఘాటించినప్పుడూ, కాలం గడిచిపోయింది కాబట్టి జనవాక్య సేకరణ సమస్యే లేదన్నప్పుడూ ఆ నాటివలె యీ నాడు ఇతరుల ప్రతివేటు గానీ ఎలాంటి ఒత్తిడి రాకపోయింది.

నేటిదర్బల్లో అనుకున్నట్లుగానే సోవియట్ ప్రతినిధి ప్లాటన్ మొరోజోవ్ భారతదేశాన్ని పూర్తిగా బలపరచారు. ఇక పాకిస్తాన్ కోరుతున్నట్లు తీర్మానం అంటూ ఏమీ రూపొందదని తేలిపోయింది గాని పశ్చిమరాజ్యాలు [illegible] భారత ప్రతినిధివర్గం ఎదుట మాసింది.

కానీ ఈ అనుమానాలకు తావు లేకుండా బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ ప్రసంగించారు. ప్రయివేటుగా భారత ప్రతినిధివర్గానికిచ్చిన హామీకి కట్టుబడి వుంటామన్నారు. పాకిస్తాన్, ఇండియాలు రెంటితోనూ తమకు స్నేహం కలదని, ఆ రెండు ప్రభుత్వాలు సంప్రతించుకొని సమస్యను పరిష్కరించుకొనటం మంచిదని మాత్రమే చెప్పారు. ఆ పరిష్కారం ఎలా వుండదనుకుంటే ఆ దేశాలు అలా చేయవచ్చునన్నారు.

దీని అర్థం బ్రిటన్ ప్రోత్సాహంతో భారత పాకిస్తాన్ సంప్రతింపులు గానీ, మధ్యవర్తిత్వం గానీ జరగాలని ఒత్తిడి లేదని అనుభవజ్ఞులు అంటున్నారు.

ఆ తరువాత మాట్లాడిన అమెరికా ప్రతినిధి కూడా బ్రిటిష్ ప్రతినిధిని అనుసరిస్తూ ప్రసంగించారు.

పాకిస్తాన్ అనుసరించిన ఎత్తుగడ అనుబట్టి చేస్తున్న ఒక పాఠం ఏమిటంటే [illegible] ద్వైపాక్షికం మధ్యవర్తిత్వం గానీ, భద్రతా సంఘం మధ్యవర్తిత్వం గానీ లేదా ఒక ఆఫ్రికా - ఆసియా దేశస్థుని ద్వారం గాని జరగాలని సర్ జఫ్రుల్లాఖాన్ [illegible] ఆరంభించారు.

ఇక శ్రీ కృష్ణమీనన్ [illegible] ఆరితేరిన వ్యక్తి అని మరోసారి రుజువయింది.

ఆక్రమిత కాశ్మీర్‌లో పెద్ద విమానాశ్రయ నిర్మాణం

శ్రీనగర్, మే 4

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో మిర్పూర్ జిల్లాలోని మంగ్లా సందర్భ త్వరలోనే పాకిస్తాన్ ప్రభుత్వం ఒక పెద్ద విమానాశ్రయాన్ని నిర్మించనున్నట్లు ఇక్కడికి చేరుతున్న వార్తలు తెలుపుతున్నాయి.

ఈ విమానాశ్రయపు "రన్‌వే" 5,300 అడుగుల పొడవు, 800 అడుగుల వెడల్పు వుంటుంది. వ్యాపార దృష్ట్యా ఏ మాత్రం ప్రాముఖ్యం లేని ఈ విమానాశ్రయ నిర్మాణానికి గల కారణాలు మాత్రం వెలడి కావడం లేదు.

మంగ్లా డామను పశ్చిమపాకిస్తాన్‌తో కలుపుతూ రైల్వేను కూడా నిర్మిస్తున్నారని తెలుస్తున్నది.

బస్సులలో రద్దీ తగ్గించేందుకుగాను కేరళలో [illegible] సర్వీసులపై ఏర్పరచాలని కేరళప్రభుత్వం ఆలోచిస్తున్నది.

బొంబాయి - విజయవాడల మధ్య జనతా రైళ్లు

లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, మే 4

బొంబాయి - విజయవాడల మధ్య, పూనా బెంగుళూరు మధ్యనూ అలాగే మరికొన్ని మార్గాలలో "జనతా" రైళ్లను నడిపే ఉద్దేశమున్నదని రైల్వే ఉపమంత్రి షానవాజ్‌ఖాన్ ఒక ప్రయివేటు సభ్యుడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లుపై మాట్లాడుతూ అన్నారు.

ఎయిర్ కండిషన్ పెట్టెలు చాలా మార్గాలలో ఇది వరకే రద్దయినవని అన్నారు.

ప్రస్తుతం గేజి [illegible] 26 జనతా రైళ్లు నడుస్తున్నాయన్నారు.

పిమ్మట ఆ ప్రైవేటు తీర్మానంపై ఓటింగు జరిగింది. తీర్మానానికి వ్యతిరేకంగా 10 ఓట్లు, అనుకూలంగా 28 మంది ఓటు చేయడంతో తీర్మానం వీగిపోయింది.

రాజకీయపార్టీల నిరోధానికి పాక్ ఆర్డినెన్స్

రావల్పిండి, మే 5

పాకిస్తాన్ రాజ్యాంగం అమలులోకి వచ్చే వేదిక, రాజకీయ పార్టీలను నిషేధించేటట్లున్న జాతీయ శాసనసభ ఆమోదించేవరకూ మధ్య కాలంలో రాజకీయ పార్టీలేవీ ఏర్పడకుండా నిరోధించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం "చాలా త్వరలోనే" ఒక ఆర్డినెన్స్ జారీ చేయనున్నది.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి మంజూర్ ఖాదిర్ నిన్న పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి రాజకీయ పార్టీలను నిషేధించే మార్షల్ లా గడ్డువుతుంది కాబట్టి, ఈ మధ్య కాలంలో రాజకీయ పార్టీలు తలెత్తకుండా అడ్డుకోవాలని ప్రభుత్వం తలపెట్టింది కాబట్టి ఈ ఆర్డినెన్సు అవసరమైందన్నారు.

నేపాల్ రాజ్యాంగం మార్పుకు యత్నం

ఖాట్మండూ, మే 5

నేపాల్ రాజు అధ్యక్షత వహించబోతున్న కొత్త పంచాయతీ విధానపు లక్ష్యాలు, ఆశయాలకు అనుకూలంగా నేపాల్ రాజ్యాంగాన్ని సవరించనున్నారని తెలిసింది.

నేపాల్ పార్లమెంటు, ప్రభుత్వమూ రద్దు అయినప్పుడు 1960 లో యీ రాజ్యాంగంలోని కొన్ని ముఖ్యాంశాలను తాత్కాలికంగా తొలగించారు. అప్పటినుండి నేపాలుకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పొసగదని ప్రకటించారు.

ఇప్పుడు చెబుతున్న పంచాయతీ ప్రజాస్వామ్యాన్ని అమలుపరచుకొన్నప్పుడు పార్లమెంటు, ప్రభుత్వాల స్థాపనకు సంబంధించిన అంశాలను తొలగించి కొన్ని కొత్త అంశాలను చేర్చదలిచారు.

పట్టణాల్లో ఆస్తుల విలువ పెరుగుదలవల్ల ఆదాయాలు

గ్రామానికి, పట్టణానికి ఆర్థికంగా మరింత అంతరాన్ని పెంచుతున్నాయని శ్రీ శ్రీమన్నారాయణ

న్యూఢిల్లీ, మే 5

పట్టణాలలోని స్థలాలు, ఇంకా ఇతర రూపాలలో ఉన్న ఆస్తుల విలువ పెరుగుదలవల్ల అనార్జితంగా అధిక ఆదాయాలు వస్తున్నవనీ, ఇందువలన గ్రామాలకు, పట్టణాలకుమధ్య ఇప్పుడున్న ఆర్థిక వ్యత్యాసాలు పెరుగుతున్నవనీ, ఈ అనార్జిత ఆదాయాలను అరికట్టడానికి ఇంతవరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదనీ ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ నేడిక్కడ అన్నారు.

న్యూఎడ్యుకేషన్ ఫెలోషిప్ సమావేశంలో శ్రీ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఇంకా ఇలా అన్నారు:

"సోషలిస్టు సమాజ విధానాన్ని సాధించడానికి ఇటు గ్రామాలలోను, ఇటు పట్టణాల్లోను ఆదాయాల్లో అంతరాలను తగ్గించడానికి తగు చర్యలు తీసుకోవడం అవసరం.

పట్టణాలలో స్థలాల విలువ, ఇతర రూపాలలోవున్న ఆస్తుల విలువ బాగా పెరిగింది. ఇవి గ్రామాలకు పట్టణాలకు మధ్య ఆర్థిక అంతరాలు పెంచుతున్నాయి.

ఈ అనార్జిత ఆదాయాలను అరికట్టడానికి ఇంతవరకు ఏటి చర్య తీసుకోలేని నిర్వాహకాటంగా త్వరలో కలసి ఉంటుంది.

ఈ సమస్యను ప్రస్తుతం ప్రణాళికా సంఘం సవివరంగా పరిశీలిస్తున్నది. త్వరలో కొన్ని నిర్దిష్టమైన నిర్ణయాలకు వస్తుంది."

పత్రికా సలహా సంఘం

బొంబాయి మే 4

ప్రభుత్వానికి, వార్తా పత్రికలకు ఉపయోగకరంగా వుండేటందుకు 15 మందితో ఒక పత్రికా సలహా సంఘాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర సమాచార శాఖ మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి నేడిక్కడ తెలిపారు.

షోంబే సైనికులతో కాంగో సేనల పోరు

95 మంది మరణం

లియోపోల్డ్‌విల్లీ, మే 5

కాంగో కేంద్ర ప్రభుత్వ సైన్యానికి, కటంగా అధిపతి షోంబే సైనికులకూ మధ్య కొత్తగా చెలరేగిన పోరాటంలో ఉత్తర కటంగాలోని బేయా, క్యోంగి గ్రామాలను కటంగా సైనికులు స్వాధీనపరచుకొన్నారు.

ఈ గ్రామాలలోని 95 మంది నికటంగా సైనికులు నరికి, ఆ శవాలను దాపున వున్న కాంగో నదిలో పారవేశారు.

ఉత్తర కటంగాలో జరిగిన యీ ఘర్షణను కాంగో అంతరంగిక మంత్రి కుబురంటూ కూడా ధృవపరచారు.

గత నాలుగు నెలల నుండి ఉత్తర కటంగాలో షోంబే సైనికులు, కాంగో ప్రభుత్వ సైనికులకు ఘర్షణలు జరుగుతున్నాయని వార్తలు వస్తూనే వున్నాయి.

అల్బర్ట్‌విల్లీకి 60 మైళ్ళ పశ్చిమాన [illegible], కాంగో సేనల ఆధీనంలో వున్న మ్యాన్జు డుయూ గత బుధవారంనుండి యీ గ్రామంపై ఘర్షణలు సాగుతున్నాయని కాంగో వార్తాసంస్థ ప్రకటించింది.

ఇవాళ వచ్చిన వార్తలను బట్టి కాంగో ప్రధాని అదోలా, షోంబేల మధ్య జరిగే సంప్రతింపులకు అవరోధం కలగవచ్చునని నేడిక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

బొగ్గు గనుల పరిస్థితిపై ఉన్నతాధికార కమిషన్

త్రైపాక్షిక సమావేశంలో కేంద్ర ప్రణాళిక మంత్రి శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, మే 5

బొగ్గుగనులలో కార్మికుల - యజమానుల మధ్య సంబంధాలు, శాంతి భద్రతలు వచ్చే ఆరునెలలో బాగుపడకపోతే ఈ పరిస్థితులను పరిశీలించేందుకు భారతప్రభుత్వం ఒక ఉన్నతాధికార కమిషన్‌ను నియమించనున్నట్లు ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారిలాల్‌నందా నేడిక్కడ తెలియజేశారు.

బొగ్గు గనుల యజమానులు, కార్మికుల సంబంధాలను పరిశీలించేందుకు జరిగిన త్రైపాక్షిక సమావేశంలో శ్రీ నందా పై విషయాన్ని వెల్లడించారు.

గనుల ప్రాంతంలో శాంతిభద్రతల పరిస్థితులను కూడా ఈ సమావేశంలో పరిశీలించారు.

1960 నుంచి ఒడిదుడుకులలో వున్న పశ్చిమ బెంగాల్‌లోని సుగ్రాగ్ గనుల పరిస్థితులు విచారణకు ఒక కమిటీని నియమించాలని సమావేశంవారు నిర్ణయించారు.

గనులలో శాంతిభద్రతలను, కార్మిక - యజమానుల సంబంధాలను మెరుగుపరచేందుకు సహాయపడతామని కార్మిక ప్రతినిధులు యజమానుల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో తెలియజేశారు.

పోటీ సంఘాల వివాదాల్లో జోక్యం కల్పించుకోబోమని యజమానుల ప్రతినిధులు తెలిపారు.

బొగ్గు గనులలో సర్వసాధారణంగా జరిగే అక్రమ పద్ధతులను అటు యజమానుల పక్షంగా జరిగే వాటిని, ఇటు కార్మికుల పక్షంగా జరిగేవాటిని కూడా అరికట్టడానికి ఒక నియమావళిని రూపొందించారు. ఈ నియమావళిని అమలు జరుపని పోయినట్లయితే తీసుకోదగిన చర్యలనుకూడా ఇందులో వివరించారు.

సమావేశం చేసిన రెండవ నిర్ణయం కార్మికులకు యజమానులకు మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించే మార్గాల గురించి జరిపారు. దీర్ఘ వ్యవధిలో [illegible] రాజీ పరిష్కారాలను ఎవిధంగా [illegible] అన్న విషయం గురించికూడా చర్చించారు.

ఈ చర్యల అనంతరం కూడా బొగ్గు గనులలో పరిస్థితులు బాగుపడకపోతే కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నతాధికార కమిషన్‌ను నియమిస్తుంది.

గనులలో ఉన్న ప్రస్తుత పరిస్థితులకు ఇటు యజమానులు అటు కార్మికులు కూడా బాధ్యులేనని శ్రీ నందా హెచ్చరించారు.

పశ్చిమకృష్ణా ఇ. డి. ఎంప్లాయీస్ యూనియన్

విజయవాడ, మే 5

పశ్చిమకృష్ణా ఎక్స్ట్రా - డిపార్టుమెంటు ఉద్యోగుల సమావేశం [illegible] పోస్టాఫీసు ఆవరణలో శ్రీ పి లక్ష్మీపతిరావు (సబ్ పోస్టుమాస్టర్, ఉయ్యూరు) గారి అధ్యక్షతను జరిగింది. విజయవాడ కేంద్రంగా యూనియన్‌ను స్థాపించుకోవాలని నిశ్చయించారు. శ్రీ పి. హనుమంతరావు (చోడవరం) అధ్యక్షులుగా, శ్రీ పి వి. ఆర్ కృష్ణ కార్యదర్శిగా ఎన్నికైనారు.

కె. పి రామమూర్తి (విజయవాడ), శ్రీ పి. హనుమంతరావు, శ్రీ వెంకటేశ్వరరావు శ్రీ పి వి ఎల్ నారాయణ, శ్రీ జె. సూర్యనారాయణ గార్లు సభలో మాట్లాడారు.

ఎక్స్ట్రా - డిపార్టుమెంటల్ ఉద్యోగులకు ఉద్యోగభద్రత్వం పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఆకాశవాణి సలహాదారుడుగా శ్రీ పింగళి

న్యూఢిల్లీ, మే 5

హైదరాబాద్ - విజయవాడ కేంద్రాలు [illegible] సంయుక్త సలహాసంఘంలో శ్రీ పింగళి లక్ష్మీకాంతం గారిని నియమించారు. శ్రీ లక్ష్మీకాంతంగారు ఇప్పుడు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తెలుగు శాఖ ప్రధానాచార్యులుగా ఉంటున్నారు.

ఆ కొరియా సైనికులకు ఆటం [illegible] లు సప్లయి చేశామని అమెరికా రక్షణ శాఖ ప్రకటించింది.

ఆల్జీరియా ఒడంబడిక

పూర్తిగా అమలుజరుపుతామని ఫ్రెంచి, ఆల్జీరియా ప్రకటన

పారిస్, మే 4

ఆల్జీర్స్ యుద్ధవిరమణ సంధిని పూర్తిగా అమలు జరుపుతామనీ, అందులో వివిధ అంశాలకు నిర్ణయించిన గడువులను కూడా పాటిస్తామని ఫ్రెంచి ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. ఫ్రెంచి మంత్రివర్గం ఈ రోజు ఉదయం సమావేశమైన తరువాత ఈ ప్రకటన వెలువడింది.

ఆల్జీరియాలో శాంతిభద్రతలను కాపాడేందుకు ఇంతవరకు తీసుకున్న చర్యలనూ, ఇకముందు తీసుకోబోయే చర్యలనూ కూడా మంత్రివర్గం ఆమోదించిందని ఒక అధికారి తెలిపారు.

ఎటువంటి త్యాగాలకైనా సరే సిద్ధపడి, యుద్ధవిరమణ ఒప్పందాన్ని పూర్తిగా అమలు జరుపుతామనీ, స్వతంత్ర ఆల్జీరియా ప్రభుత్వం తరఫున సమాచార శాఖ మంత్రి మహమ్మద్ యాజిద్ ప్రకటించినట్లు ట్యూనిస్ వార్త.

ఆల్జీర్స్ ఫ్రెంచి పేటలో సోదాలు

ఆల్జీర్స్, మే 4

ఆల్జీరియా రాజధాని ఆల్జీర్స్‌లోని ఫ్రెంచి పేటను మూసి 5000 వేలమంది ఫ్రెంచి సైనికులు ఉక్కువలయం పన్నారు. ఇందులో విదు సాయుధ [illegible] కటాలనుకూడా ఉపయోగించారు.

ఈ దిగ్బంధనంతోపాటు, ఆ ప్రాంతంలో రాత్రింబవళ్ళు కర్ఫ్యూ కూడా విధించారు. అక్కడి ప్రతి ఇల్లూ సోదాచేసే కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ఈ దిగ్బంధనమూ, కర్ఫ్యూ అమలులో ఉంటాయని అధికారులు ప్రకటించారు. ఉదయం పూట కూడా కర్ఫ్యూ అమలుజరగడం ఇదే మొదటిసారి.

ఈ వేళ ఉదయం రెండు గంటల సేపు ఆహారపదార్థాలు కొనుక్కోడానికి మాత్రం స్త్రీలను బయటకు రానిచ్చారు.

సాయుధ పోలీసు సైనిక దళాలు ఇళ్లిల్లూ సోదా చేయడం ఆరంభించారు. ఈ వేళ ఆల్జీర్స్‌లో వివిధ ప్రాంతాల్లో ఫ్రెంచి ఫాసిస్టులు 57 మంది అరబ్బులను కాల్చిచంపారు. ఒక స్త్రీని, మరి 58 మందిని గాయపరచారు.

అజయ్ రచనలు, ప్రసంగాలు

రష్యన్, ఇంగ్లీషు భాషలలో ప్రచురణ

న్యూఢిల్లీ, మే 5

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కీ॥ శే॥ అజయకుమార ఘోష్ భారతదేశ ఆర్థిక, రాజకీయ సమస్యలపై చేసిన రచనలు, ముఖ్య ప్రసంగాలను మాస్కోలో రష్యన్, ఇంగ్లీషు భాషలలో ప్రచురించారు. భారత గణంలో కమ్యూనిస్టు భావాల వ్యాప్తి, భారత బూర్జువావర్గ పాత్ర గురించిన సిద్ధాంత రచన, భారత కమ్యూనిస్టుపార్టీ ఆకర మహాసభ [illegible] ప్రసంగం మున్నగునవి ఈ పుస్తకంలో ఉన్నాయి.

మొరార్జీకి నల్లజెండాలు

పన్నులు పెంచినందుకు మహాగుజరాత్ పరిషత్తు నిరసన చర్య

అహమ్మదాబాద్, మే 5

ప్రజల జీవన వ్యయం పెరిగిపోయేవిధంగా కొత్త పన్నుల భారాన్ని పెంచిన కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయికి ఆయన స్వరాష్ట్రం గుజరాత్‌లో నేడు నల్లజెండాలతో పెద్ద స్వాగతం యిచ్చారు. ఈ నిరసన ప్రదర్శనానికి నూతన మహాగుజరాత్ పరిషత్తు నాయకత్వం వహించింది.

నూతన మహాగుజరాత్ పరిషత్తు అధ్యక్షుడు అయిన శ్రీ దినకర్ మెహతా ఈ ప్రదర్శనలకు నాయకత్వం వహించి నడిపారు.

శ్రీ మొరార్జీ దేశాయి రైలు [illegible] స్టేషనుకు చేరేటప్పటికి వేలాదిమంది ప్రదర్శకులు నల్లజెండాలు చూపి నినాదాలు యిచ్చారు. స్టేషన్‌లోకి ప్రవేశించబోతుండగా పోలీసు [illegible] ప్రదర్శకులు నిలబడి కొత్త పన్నులకు వ్యతిరేకంగానూ, పెరిగిపోతున్న జీవన వ్యయాన్ని నిరసించమనూ, భారత దేశంలో విదేశీ పెట్టుబడులను జాతీయం చేయవలసిందిగా కోరుతూను వారు నినాదాలు యిచ్చారు.

శ్రీ మొరార్జీ దేశాయికి స్వాగతం యివ్వడానికి వచ్చిన గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జీవరాజ్ మెహతా హోంశాఖామంత్రి శ్రీ రసిక్ లాల్ పరిఖ్ గార్లు శ్రీ మొరార్జీదేశాయిని తీసుకుని ప్రదర్శకులు నినాదాలు యిస్తుండగా మెల్లగా కారిని దాటుకుంటూ ముందుకు నడిచి వెళ్ళి అక్కడ ఉన్న కారు ఎక్కి వెళ్లిపోయారు.

డాక్టరు ఎ పి. రంగా

విజయవాడ, ఏప్రిల్ 30

ప్రముఖ [illegible] డా॥ ఎ పి. రంగా గారిని సర్వోదయ కార్యకర్తగా చేర్చుకొన్నారు.

'ప్రవదా' పత్రిక 50 వ వార్షికోత్సవం

ఢిల్లీలో సోవియట్ రాయబారిచే విందు ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 5

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక "ప్రవదా" 50 వ వార్షికోత్సవం సందర్భంలో ఈ రోజు సాయంత్రం న్యూఢిల్లీలోని సోవియట్ రాయబారి శ్రీ ఐ ఎ బెనిడిక్టోవ్ ఒక విందు ఏర్పాటు చేశారు.

ఈ విందుకు సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ కె నెహ్రూ, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ యమ్. జె. దేశాయి సమాచార బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ నవాబ్ సింగ్, వివిధ పత్రికల సంపాదకులు మొదలైనవారు విచ్చేశారు.

కొత్తగా పాకిస్తాన్‌నుండి కాందిశీకుల రాక

కలకత్తా, మే 5

రాజషాహి, ఢక్కా మొదలయిన తూర్పు పాకిస్తాన్ ప్రాంతాలలో మతకల్లోలాలు జరిగిన ఫలితంగా, క్రొత్తగా కాందిశీకులు తిరిగి రావడం మొదలు పెట్టారని పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి సమాచారం అందింది.

గత రెండు రోజులలోను 350 మంది హిందూ మైనార్టీలకు చెందినవారు తూర్పు పాకిస్తాన్ నుండి పశ్చిమ బెంగాలుకు వచ్చారు. వారిలో 200 మంది [illegible] రాజషాహి జిల్లానుండి ముర్షిదాబాద్ జిల్లాకు చేరుకున్నారు. 30 మంది రైలులో [illegible], మిగతావారు [illegible] నుండి పశ్చిమ బెంగాల్‌లోకి ప్రవేశించారు.

కేరళ ఉపాధ్యాయులు సమ్మెకు ఆయత్తం

ఎర్నాకుళం, మే 5

కేరళ ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ సంఘం [illegible] వచ్చేనెల 25 వ తేదీన సమ్మె బ్యాలట్ తీసుకోవడానికి నిశ్చయించింది. అత్యవసరమైన తమకోర్కెలను ప్రభుత్వం అంగీకరించేలా చేయడానికి ఈ సమ్మెను తలపెడుతున్నారు.

మీనన్ బొంబాయిరాక

బొంబాయి, మే 6

కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఉదయం జెనీవా నుండి ఇక్కడికి వచ్చారు.

ఆయన నేటి మధ్యాహ్నం బొంబాయినుండి ఢిల్లీ వెళతారు.

జయప్రకాశ్ నారాయణ్ దార్ ఎస్సలాం పయనం

పాట్నా, మే 5

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు పాట్నా నుండి కలకత్తా వెళ్ళారు. ఆయన అక్కడనుండి టాంగనీకా (తూర్పు ఆఫ్రికా) లోని దార్ ఎస్సలాం వెళతారు. దార్ ఎస్సలాంలో అంతర్జాతీయ శాంతి సైన్య కార్యకర్తల సభలో పాల్గొంటారు.

ఈ సభ మే 6 నుండి [illegible] తారీఖునుంచి జరుగుతుంది. దీనిని పాన్ ఆఫ్రికన్ ఫ్రీడం మూవ్‌మెంటువారు ఏర్పాటు చేశారు.

శ్రీ నారాయణ కలకత్తా నుండి బొంబాయికి విమానంలో పోయి అక్కడి నుండి దార్ ఎస్సలాం వెళతారు.

డీన్ రస్క్

బొంబాయి, మే 5

అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ ప్రస్తుతం ఏథెన్సులో జరిగే అట్లాంటిక్ సైనిక కూటమి సమావేశంలో పాల్గొంటున్నారు. ఆయన మే 7 వ తేదీన బొంబాయి మీదుగా సింగపూర్ వద్దగల కోకోస్‌ద్వీపాలకు వస్తారు.

సోమవారం నాడు ఉదయం 9-30 గం॥లకు గ్రీసు నుండి ఇక్కడికి వస్తారు. శాంతాక్రుజ్ విమానాశ్రయంలో ఒక గంటన్నర కాలం గడిపి వేరొక విమానంలో కోకోస్‌ద్వీపాలకు వెళతారు.

లావోస్ సమస్య

ప్రతిష్టంభనకు సౌఫానోవాంగ్ కూడా కారణమని డీన్‌రస్క్ ఆరోపణ

ఏథెన్సు, మే 4

లావోస్‌లో తాత్కాలిక తటస్థ మిశ్రమ మంత్రివర్గం ఏర్పడకపోవడానికి బౌనోమ్ ముఠా నాయకుడు బౌనోమ్, పాథెట్ లావో నాయకుడు సౌఫనోవాంగ్ ఇద్దరూ కూడా కారణమని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నేడు పత్రికా విలేఖరులతో అన్నారు.

స్వతంత్ర తటస్థ మంత్రివర్గం లావోస్‌లో త్వరలో ఏర్పడగలదని తమ ఆశాభావాన్ని ఆయన మరోసారి వెలిబుచ్చారు.

అక్కడి ముగ్గురి నాయకుల మధ్య విభేదాలు ఉన్నందువల్ల ఆ సమస్యా పరిష్కారం కష్టమని ఆయన వ్యాఖ్యానించారు.

సౌవన్నా ఫూమా నాయకత్వాన తటస్థ, స్వతంత్ర ప్రభుత్వ నిర్మాణానికి బౌనోమ్ ముఠా చేత ఒప్పించడానికి అమెరికా ప్రభుత్వం కాయకష్టంతో ప్రయత్నిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

తిరుపతిలోని పోరంబోకు ఆక్రమణ : పేదల గెంటివేత

తిరుపతి, మే 2

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం కాంపౌండుకు తూర్పుగా తిరుపతికి పశ్చిమభాగమున పట్టణమును ఆనుకొని రాళ్ళతోను గుట్టలతోను, మిట్టపల్లాలుగా ముళ్ళపొదలతో ఎందుకూ పనికిరాని 18 యకరముల ప్రభుత్వ పోరంబోకు (ఖయాలు) (సర్వే నెం. 943లో) వున్నది. అనేక విద్యా సంస్థల అవతరణవల్ల పెరిగిన [illegible] పట్టణములో చోటు చాలనందువల్ల [illegible] కాలం గడిపి సుమారు 800 కుటుంబాలు ఈ పోరంబోకు నందు ఒక ప్రక్కన మూడు సంవత్సరముల క్రితము నేరి, చదును చేసి, కొంత వ్యయప్రయాసలకోర్చి పూరి యిండ్లు కట్టిగా వేసుకున్నారు. ఆ యిండ్ల సలాలు తమకు యివ్వవలసిందిగా ఆ పేదలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టరు [illegible] అధికారులకు, స్థానిక ఎం. ఎల్. ఏ, ఎం. ఎల్ సి, లకు మూడు నాలుగు దఫాలు మహజరు ద్వారాను, ఖుద్దునను విన్నవించుకున్నారు.

మున్సిపాలిటీవారు యిండ్ల పన్నులు వసూలు చేస్తూనే వున్నారు. రెవెన్యూ అధికారులుకూడా జరిమానాలు వేసి వసూలు చేస్తూనే వున్నారు. మున్సిటి ఎన్నికలముందు స్థానిక శాసనసభ్యులు, యితర కాంగ్రెసు నాయకులు ఆ ఓట్లు వారికే కేటాయించునట్లు ప్రయత్నించగలమని వాగ్దానం చేశారు. జిల్లా అధికారులు [illegible] మౌనముగావుండి ప్రస్తుతము ఆ స్థలాన్ని ఏదో యితర సంస్థలకు కేటాయించినట్లు చెపుతున్నారు. వెంటనే స్థలాలను ఖాళీచేయవలసినదిగా ఇటీవల నోటీసులు జారీచేశారు. పోలీసు బలగాన్ని వినియోగించి ఆయిండ్లు పీకి వేసి ఎప్పటినుండి వారిని గెంటివేసారని పుకారుగావుంది. భార్యాబిడ్డలతో 800 కాపురాలు యీ మండు వేసవిలో ఎచ్చటికి వెళ్ళి తలదాచుకోవలెనో తెలియక చాల ఆందోళన పడుతున్నారు. (వి. వి.)

మానుకోట పట్టణ అమీనుల సమ్మె

మానుకోట, మే 2

వరంగల్ జిల్లా మానుకోట పట్టణ అమీనులు ఏప్రిల్ 30 నుండి సమ్మె చేస్తున్నారు.

సమ్మెకుముందు [illegible] ప్రభుత్వం గుర్తించిన రేట్లు యివ్వమని అమీనులు యజమానులను అడిగారు. కాని వారు అంగీకరించలేదు.

పై విషయం అమీనులు లేబర్ ఆఫీసరుకు రిపోర్టు చేయగా ఆఫీసర్ వచ్చి చెప్పినా యజమానులు వినలేదు.

పెండ్లి కానుక

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా [illegible] గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ సభ్యుడు శ్రీ టి. వెంకటయ్య తన వివాహ సందర్భమున కమ్యూనిస్టు పార్టీకి రు. 10 లు కానుక నిచ్చారు.

వరంగల్ నీటి సప్లయి స్కీం

1962 ఆగస్టు 15 లోగా సప్లయి ఏర్పాట్లు పూర్తికావాలని మున్సిపాలిటీలమంత్రి హెచ్చరిక

మున్సిపల్ పాలనా పద్ధతిపై నిశిత విమర్శ

వరంగల్, మే 5

వరంగల్ నీటి సప్లయిస్కీమును వచ్చే ఆగస్టు 15 లోగా పనిచేయించే ఏర్పాటు పూర్తికావించాలని మునిసిపాలిటీలమంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్యగారు మునిసిపల్ ఉద్యోగులను ఆదేశించారు.

వరంగల్ మున్సిపాలిటీ 1 వ తేదీ టౌన్ హాలులో తనకు సన్మానపత్రం సమర్పించిన సందర్భంలో, మున్సిపల్ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్యగారు, నగర పాలనను, దాని ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా విమర్శించారు.

ఆయన, స్వయంగా యీ నగరంలో వున్న రెండురోజుల్లోనూ పట్టణంలోని గోడ పరిస్థితిని చూచి చాలా దారుణంగా వుందని అభిప్రాయం వెలిబుచ్చారు. పట్టణంలోని కొన్ని ముఖ్య సమస్యలను ప్రస్తావించి అక్కడికి ఉద్యోగులు వెళ్ళి చూడటమే లేదనీ, కేవలం వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారనీ తీవ్రంగా హెచ్చరించారు. ఈనాంటి పరిపాలనా వ్యవహారాలలో కేవలం పురపాలక సంఘ సభ్యులను, చైర్మన్ను నిందించి లాభంలేదనీ, ఉద్యోగులు దానికి ప్రధానంగా బాధ్యతవహించాలనీ హెచ్చరించారు.

వరంగల్ నగరం మధ్య భద్రకాళీ రోడ్ పై రైల్వే లెవెల్ క్రాసింగువద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రస్తావించి మున్సిపాలిటీ నిర్ణయించి ఒక లక్ష 75 వేల రూపాయలను చెల్లించవలసిందని చెప్పారు.

మున్సిపాలిటీ ఆదాయం కొరతను పేర్కొని పట్టణంలోని అనేక వాడల్లో పన్నులే లేకుండా వుండటం సరికాదని అన్నారు.

హరిజనులు వెనకబడిన ప్రజలు నివసించే ప్రాంతాల గురించి ప్రభుత్వం మరింత [illegible] పొందటం భావ్యంగా వుంటుందన్నారు.

వరంగల్ పట్టణానికి 40 లక్షల [illegible] నీరు సరఫరా చేసే పథకం యీ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీలోగా యేర్పాట్లన్నీ పూర్తిచేసి ప్రారంభించాలని ఆయన ఉద్యోగులను ఆదేశించారు.

వరంగల్ నగరానికి నీరు అందించే ధర్మసాగరం చెరువు క్రిందిభాగానికి చెల్లించాల్సిన నష్టపరిహారం సమస్య కూడా యీ రెండు నెలల్లో జిల్లా కలెక్టరు సహాయంతో తేల్చివేయాలన్నారు.

వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజి పథకం కావాలనే కోర్కెను ప్రస్తావించి సుమారు మూడు కోట్ల డబ్బు అవసరమైన యీ పథకానికి తనవాటా చెల్లించేటందుకు మున్సిపాలిటీ కొన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు మున్సిపాలిటీ డ్రైనేజీ ఫండు పేర కొంత మొత్తం పోగుచేసుకోవాలన్నారు. 14 సంవత్సరాల క్రితం యీలాంటి ఫండును ప్రారంభించి నేటికి సుమారు 16 లక్షల నిధిని యీ పథకం కోసం తెనాలి మున్సిపాలిటీ పోగుచేసిందని పేర్కొన్నారు.

పదవులు, గ్రూపుల కొట్లాటలలో నిర్మాణ బాధ్యతలను విస్మరించరాదని సభ్యులకు హితవు చెప్పారు. (వి. వి.)

పంచాయతీ ఎన్నికలలో పార్టీ పేరుతో పోటీ

వాంఛనీయం కాదని గుజరాత్ కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం

అహమ్మదాబాద్, మే 5

"గ్రామస్థాయిలో రానున్న పంచాయతీ ఎన్నికలలో పార్టీ పేరుతో పాల్గొనడం మంచిదికాదు" అని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీవారు నేడు నిర్ణయించారు.

కాని ఇతర రాజకీయ పార్టీలు, తమ తమ పార్టీల పేరుతో గ్రామీణ పంచాయతీ ఎన్నికలలో పాల్గొనడం జరిగినట్లయితే కాంగ్రెస్ కూడా అలాగే చేయవలసి వస్తుందని అభిప్రాయపడ్డారు.

సమావేశంలో ఇతరులతో పాటు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి డా. జీవరాజ్ మెహతా, శ్రీ రసిక్‌లాల్ పారిఖ్, శ్రీ బల్వంతరాయ్ మెహతా, శ్రీ యు. ఎన్. ఢేబర్, కుమారి మణిబెన్ పటేల్ గారలు కూడా పాల్గొన్నారు.

పంచాయతీల అధ్యక్షులు, ఇతర కార్యనిర్వాహక సభ్యులు వారిని ఏకగ్రీవంగా ఎన్నిక జరిగేలా కృషిచేయాలని [illegible] నిన్న [illegible] యించారు.

ఇటలీ అధ్యక్ష ఎన్నిక

అతివాద, మితవాద శక్తుల మధ్య ఎటూతేలని పరిస్థితి

రోమ్, మే 5

ఇటలీలో అధ్యక్ష ఎన్నిక ఇంచుమించు ఒక పోటాపోటీగా పరిణమించింది. శాసనసభలో అతివాద, మితవాద శక్తుల బలాలు ఎక్కడా సందుమారకుండా, ఫలితాన్ని తేల్చకుండా ఉన్నాయి.

ఇప్పటికి ఆరుసార్లు వోటింగు జరిగింది. ఎటూ తేలలేదు. భారతీ కాలమాన ప్రకారం ఈవేళ రాత్రి 11 గంటలకు ఏడవసారి వోటింగు జరుగుతుంది.

అధ్యక్షునిగా ఎన్నిక కావడానికి కనీసం 428 ఓట్లు రావాలి.

మితవాద క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి అంటోనియో సెగ్నికి ఆరవ సారి ఓటింగులో 399 ఓట్లు వచ్చాయి. ఐదవసారి ఓటింగు కన్నా మూడు ఓట్లు మాత్రమే పెరిగాయి. మితవాద పార్టీలన్నీ ఇతనిని బలపరుస్తున్నాయి.

సోషల్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి గ్యిసెప్పె సారాగాట్ ఈయనతో పోటీ చేస్తున్నారు. ఈయనకు ఆరవ సారి ఓటింగులో 314 ఓట్లు వచ్చాయి. అయిదవసారి ఓటింగులో కన్నా ఏడు ఓట్లు తగ్గాయి. అతివాద పార్టీలన్నీ ఈయనను బలపరుస్తున్నాయి.

మద్రాసులో కోక్ తయారీ పరిశ్రమ

కేంద్రానికి అభ్యర్థన

మద్రాసు, మే 4

మద్రాసులో కోక్ తయారీ పరిశ్రమ స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వాన్ని మద్రాసు ప్రభుత్వం అభ్యర్థించిందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ వెంకట్రామన్ శాసనసభలో నేడు తెలియజేశారు.

"ఈ రాష్ట్రంలోని ఫౌండ్రీలకు [illegible]. పరిశ్రమలకు కోక్ చాలా తక్కువగా కేటాయించబడుతున్నది. రాష్ట్రానికి నెలకు 150 టన్నుల కోక్ అవసరముంది. ప్రస్తుతం 50 టన్నులు మాత్రమే సప్లయి అవుతున్నది.

"ఈ కోక్ తయారీ పరిశ్రమను ఈ రాష్ట్రంలో స్థాపించవలసిందిగా కేంద్రాన్ని కోరాము. కేంద్రం అంగీకరిస్తుందని ఆశిస్తున్నాను" అని శ్రీ వెంకట్రామన్ అన్నారు.

ఘనా డిటెన్యూల విడుదల

అక్రా, మే 5

ఘనా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద డిటెయిన్ అయినవారిలో చాలామందిని విడుదల చేయాలని ఆదేశించానని ఘనా అధ్యక్షుడు క్వామే న్క్రుమా నేడు ప్రకటించారు.

ఈ చట్టం క్రింద డిటెయిన్ అయిన వారిలో అత్యధిక సంఖ్యాకులు ప్రతిపక్షాలకు చెందినవారు.

దేశం విడిచిపోయిన వారందరికీ క్షమాభిక్ష పెడతామని కూడా న్క్రుమా రేడియోలో ప్రకటించారు.

వారు దేశంలో స్వగ్రామాలకు తిరిగివచ్చి దేశాభివృద్ధికి తమ శక్తియుక్తులను వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు.

"ఎ" క్లాసు పట్టణంగా మద్రాసు

శ్రీ కామరాజ్ యత్నం

మద్రాసు, మే 5

మద్రాసు 'ఎ' క్లాసు పట్టణంగా పెంచడానికిగల అవరోధాలను తొలగించడానికి మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు. ఈవిషయమై ఒక నిర్ణయం జరిగిన వెంటనే సభవారికి తెలియజేస్తామన్నారు.

ప్రస్తుతం మద్రాసు (బి) క్లాసు పట్టణం. ఈ పట్టణ జనాభా 17 లక్షలకు పైగా వుంటుంది. పట్టణ పరిసర ప్రాంతాలను కలిపితే, మొత్తం 20 లక్షల ప్రజలున్నారు. 20 లక్షల ప్రజలున్న పట్టణాన్ని (ఎ) తరగతి పట్టణంగా గమనించాలి.

డి. యం. కె. నాయకుడు [illegible] ప్రశ్న వేస్తూ, "పట్టణంలో పనిచేస్తున్న అనేకమంది కార్మికులు పట్టణ పరిసర ప్రాంతాలలో నివసిస్తుంటారు కాబట్టి, మద్రాసును (ఎ) క్లాసు పట్టణంగా గుర్తించకూడదా" అని అడిగారు.

మంత్రి శ్రీ భక్తవత్సలం ఈ సమస్యను పార్లమెంటులో లేవనెత్తగలమని జవాబిచ్చారు.

రైల్వేల నిర్వహణ ఒక కార్పొరేషన్

ఏర్పరచవలసినదిగా పశ్చిమ రైల్వేఎంప్లాయీస్‌యూనియన్ అభ్యర్థన

ఇండోర్, మే 5

దేశంలో రైల్వేలను నడపడానికి వెంటనే స్వతంత్ర ప్రతిపత్తిగల ఒక కార్పొరేషన్‌ను ఏర్పరచవలసినదిగా పశ్చిమ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ వారు నిన్న ఆదివారంనాడు తమ వార్షిక సమావేశంలో ఒక తీర్మానం చేశారు. ప్రభుత్వ డిపార్టుమెంటు ద్వారా కాక స్వతంత్ర కార్పొరేషన్ వలన రైల్వేల పరిపాలన సక్రమంగా వుంటుందని ఎంప్లాయీస్ యూనియన్ సభవారు అభిప్రాయం వెలిబుచ్చారు. కార్పొరేషన్‌లో యజమానులు - కార్మికులకు మధ్య మంచి సంబంధాలు వుంటాయి అని వారు అన్నారు.

కేరళ పెంకుల ఫ్యాక్టరీవద్ద పికెటింగ్

ఒక శాసనసభ్యునితోసహా 28 మంది అరెస్టు

త్రిచూరు, మే 5

ఇక్కడకు దగ్గరగావున్న ముకుంద్ మిల్ వద్ద పెంకుల ఫ్యాక్టరీ సమ్మెలో పికెటింగు చేసినవారిని 28 మందిని నేడు పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టయిన వారిలో రాష్ట్ర శాసనసభ్యుడు శ్రీ పి. జి. జనార్దనన్ కూడా వున్నారు.

ఈ జిల్లాలోవున్న 125 పెంకుల ఫ్యాక్టరీలలోవున్న కార్మికులలో చాలామంది కాలనిర్ణయంలేకుండా సమ్మె చేస్తున్నారు.

కనీస వేతనాలు అమలుపరచాలని కోరుతూ వారిసమ్మె మే 2వ తేదీనుండి సాగుతున్నది. ఐ. ఎన్. టి. యు. సి; హెచ్. ఎం. ఎస్; ఎ. ఐ. టి. యు. సి. కార్మిక సంఘాలకు అనుబంధంగల సంఘాలన్నీ సమ్మెలో పాల్గొంటున్నాయి.

అరెస్టయిన శ్రీ జనార్దనన్, తదితరులు సమ్మెలో పాల్గొని కార్మికులను ఫ్యాక్టరీలోనికి పోనీయకుండా అడ్డుకొంటున్నారని పోలీసులు ఆరోపించారు.

లేబరు డిపార్టుమెంటువారు ఈ వివాదాన్ని పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు.

ప్రయాణానుమతి లేని పాకిస్తానీయుల అరెస్టు

కలకత్తా, మే 5

సక్రమమైన ప్రయాణానుమతిపత్రాలు లేకుండా ప్రయాణం చేస్తున్న 42 మంది పాకిస్తానీయులను గత పది రోజులలో కలకత్తా పోలీసులు పట్టణంలో వివిధ ప్రాంతాలలో దాడిచేసి అరెస్టు చేశారని పోలీసువారు తెలుపుతున్నారు. పోలీసుల అంచనాల ప్రకారం కలకత్తా పట్టణంలో అటువంటి వారు 1000 మంది వుంటారు.

ఆంధ్రప్రదేశ్‌లో పోషక పదార్థాల అభివృద్ధి

36 లక్షల రూపాయల మంజూరు

హైదరాబాద్, మే 6

పోషక పదార్థాల కార్యక్రమం విస్తృతపరచడానికి, మూడు సంవత్సరాలకు అమలుపరచడానికిగాను 20 లక్షల 20 వేల రూపాయల ఆవృత్తి వ్యయాన్ని 15 లక్షల 81 వేల రూపాయల అనావృత్త వ్యయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

యూనిసెఫ్ వారు సాంకేతిక సహాయం, ఆర్థిక సహాయం అందచేస్తారు. 2 లక్షల 17 వేల డాలర్లు వారు ఇస్తారు.

పంచాయతీశాఖామంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, ఈవివరాలను పంచాయతీ సమితుల అధ్యక్షులు, డిపార్టుమెంటు అధిపతుల సమావేశంలో నిన్న వెల్లడించారు.

కమ్యూనిస్టు పార్టీనుండి పుట్టానాగిరెడ్డి తొలగింపు

నెల్లూరు, మే 2

కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడుగా వున్న శ్రీ పుట్టా నాగిరెడ్డిగారు పదే పదే పార్టీ నిర్ణయాలను ఉల్లంఘిస్తున్నందున ఆయనను కమ్యూనిస్టు పార్టీనుండి తొలగించుచూ నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఏప్రిల్ 20న తీర్మానించింది. (వి. ప్ర.)

'నూలుపై ఎక్సైజ్ డ్యూటీరద్దుపర్చండి'

చేనేత కాంగ్రెస్ విజ్ఞప్తి

హైదరాబాద్, మే [illegible]

చేనేతకు ఉపయోగించే నూలుపై ఎక్సైజ్ డ్యూటీలు రద్దుచేసేట్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసిందని ఆంధ్ర చేనేత కాంగ్రెస్‌వారు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన ఒక మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికే నూలుధరలు బాగా పెరిగాయని, ఎక్సైజ్ డ్యూటీ వల్ల అవి మరింత పెరిగి నేతపరిశ్రమ దెబ్బతింటుందని తెలియజేశారు.

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త కుమారుని దుర్మరణం

హైదరాబాద్, మే 6

[illegible] శ్రీ కొత్తూరు సీతయ్యగారి 18 సంవత్సరాల కుమారుడు లక్ష్మణ్ ప్రమాదవశాత్తు [illegible] సరస్సులో మునిగి చనిపోయారు. విద్యార్థి [illegible] లక్ష్మణ్ ఇక్కడకు వచ్చారు. శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త గారు హైదరాబాదులో ప్రముఖ వ్యాపారస్థులు.

గాంధి మెడికల్ కాలేజి

హైదరాబాద్, మే 6

ఇప్పుడు హైదరాబాద్‌లో వున్న గాంధి మెడికల్ కాలేజికి సికిందరాబాదులో సరోజినీదేవి రోడ్డు [illegible] భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

హైదరాబాద్ మే 6

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం మే 29న జరుగుతుంది.

ఎక్స్‌ప్రెస్ అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ మృతి

మద్రాసు, మే 5

మద్రాసులో ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరుగా పనిచేస్తున్న శ్రీ పి. వి. సుబ్బారాయుడుగారు నిన్న ఇక్కడ లారీ ప్రమాదానికి గురై చనిపోయారు.

ఆయన 'ఫ్లష్ లైట్స్' అడ్వర్టైజింగ్ ఏజన్సీకి కూడా [illegible] గా పనిచేశారు. అంతకుముందు ఆయన స్వరాజ్య, ఆంధ్రప్రభ, [illegible], ఇండియన్ రిపబ్లిక్ పత్రికల్లో కూడా మేనేజింగ్ డిపార్టుమెంటులో పనిచేశారు.

శ్రీ సుబ్బారాయుడు వయస్సు 52 సంవత్సరాలు. భార్య, నలుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు వున్నారు.

శ్రీ రాజేశ్వర్ దయాళ్

న్యూఢిల్లీ, మే 5

ప్రస్తుతం ఢిల్లీలోవున్న పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ రాజేశ్వరదయాళ్ ప్రధానమంత్రిని నేడు కలుసుకొన్నారు. ఆయన ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను, దేశవ్యవహారాలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కూడా కలుసుకొన్నారు.

ఏడునూతులలో అరెస్టయిన వారు జామీనుపై విడుదల

ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఉత్తర్వు

జనగామ, మే 5

జనగామ తాలూకా ఏడునూతుల గ్రామంలో అరెస్టు అయిన ముద్దాయిలందరినీ జామీనుపై విడుదలచేయాలని ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖరశాస్త్రిగారు ఉత్తర్వు ఇచ్చారు.

పోలింగురోజున ఈ గ్రామంలో పోలీసులు జనసమూహంపై కాల్పులు జరపడం, ఇద్దరు చనిపోవడం, 11 సంవత్సరాల బాలికతో సహా ముగ్గురు గాయపడటం పాఠకులకు విదితమే. కాల్పులపై బహిరంగ న్యాయ విచారణ జరిపి దోషులను శిక్షించాలనీ, చనిపోయిన గాయపడిన కుటుంబాలకు నష్టపరిహారం ఇప్పించాలనీ కమ్యూనిస్టు నాయకులు పదే పదే చేస్తూ వచ్చిన డిమాండును ప్రభుత్వం ఖాతరు చేయలేదు. పైగా గ్రామప్రజలపై కేసు పెట్టి 20 మందిని అరెస్టు చేసి జైలులో పెట్టించింది. గత నెల 1వ తేదీ మధ్యరాత్రి జనగామ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాయకత్వాన ఈ గ్రామంపై దాడిచేసి, [illegible] అరెస్టుచేశారు. తర్వాత [illegible] అరెస్టు [illegible] ముద్దాయిలను జామీనుపై విడుదల చేయడానికి మున్సిఫ్ మేజిస్ట్రేట్, సెషన్సు కోర్టులలో పెట్టిన దరఖాస్తులు త్రోసిపుచ్చబడ్డాయి.

దానిపై తిరిగి ఈ నెల [illegible] తేదీన ప్రదేశ్ హైకోర్టులో జామీనుకోసం ముద్దాయిల తరఫు దరఖాస్తు ఇవ్వగా న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖర శాస్త్రిగారు దరఖాస్తును విచారణ చేసుకొని, ఉభయపక్షాల వాదనలువిన్న తర్వాత అరెస్టయిన ముద్దాయిలందరినీ జామీనుపై విడుదల చేయడానికి ఉత్తర్వు ఇచ్చారు. ముద్దాయిల తరఫు అడ్వకేట్ శ్రీ [illegible], శ్రీ [illegible] సుబ్బారావుగార్లు, ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ చిన్నపరెడ్డిగారు వాదించారు.

హిందూమజ్దూర్ సభ

కోయంబత్తూరు, మే 5

తటస్థదేశాల కార్మిక ప్రాతినిధ్యంలో మూడవ అంతర్జాతీయ కార్మిక సమాఖ్య [illegible] హిందూమజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ మహాబీర్ సింగ్ నేడిక్కడ సూచించారు.

హిందూమజ్దూర్ సభ [illegible] అధ్యక్షోపన్యాసం ఇస్తూ ఆయన ఇలా అన్నారు.

"ఐ సి ఎఫ్ టి యు; డబ్ల్యు ఎఫ్ టి యు ఈ రెండు కార్మిక సంస్థలు ఒకదానికొకటి పోటీగా పనిచేస్తున్నవేగాని, ఆశయాల విషయంలో అంతగా పట్టింపు ఏమీలేదు కాబట్టి తటస్థదేశాల కార్మికులు మరొక ప్రపంచ కార్మిక సమాఖ్యగా ఏర్పడాలి.

"ప్రస్తుతం వున్న ఈ రెండు కార్మిక సమాఖ్యలలో ఏ ఐ సి ఎఫ్ టి యు నో ఎందుకో చేరవలసి వుంటుంది" అని మహాబీర్ సింగ్ అన్నారు.

మహాసభలో 200 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

గూడూరు వద్ద వ్యాను ప్రమాదం

నెల్లూరు, మే 5

ఇక్కడికి ముప్పయి మైళ్ళ దూరాన వున్న గూడూరు వద్ద ఒక వంతెన మలుపులో నేటిరాత్రి ప్రయాణీకుల బస్సు ఒక వ్యానుకు తగిలి ప్రమాదం జరిగింది. వ్యాను డ్రయివరూ, అందులో వున్న ఇద్దరు వ్యక్తులూ గాయపడారు. గాయపడ్డ వ్యక్తులను హాస్పిటల్‌లో చేర్చారు. వ్యాను కొంత నష్టపడ్డది.

జనసంఘప్రతినిధిసభ

మే 26, 27 తేదీలలో

వారణాసి, మే 5

అఖిలభారత జనసంఘము వారి ప్రతినిధిసభ మే 26, 27 లలో కోటాలో సమావేశమవుతుంది అని జనసంఘ ప్రధానకార్యదర్శి నేడిక్కడ అన్నారు.

ఎన్నికల తరువాత భారతదేశ పరిస్థితులపై ప్రతినిధులసభవారు చర్చించి, భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటారు.

ఇంగ్లీష్‌కు శ్రీ దేశాయి మద్దతు

అహమ్మదాబాద్, మే 5

ఎనిమిదవ తరగతినుండి స్కూళ్ళలో ఇంగ్లీషును ప్రవేశపెట్టిన గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడిక్కడ బలపరుస్తూ మాట్లాడారు.

ఈ సమస్యపై ఆందోళన చేస్తామని బెదిరిస్తున్నవారి సవాలును ఎదుర్కొనడానికి సిద్ధపడవలసిందిగా ఆయన పట్టణ కాంగ్రెసు కమిటీ వారిచ్చిన సభలో మాట్లాడుతూ అన్నారు.

విజయవాడ ఫిలిం ఫాన్సు సంఘం

7వ తేదీన ప్రథమ వార్షిక సభ

విజయవాడ, మే 6

విజయవాడ ఫిలింఫాన్సు అసోసియేషన్ వారి ప్రథమ వార్షిక సభ రేపు సోమవారం సాయంత్రం 5-30 గంటలకు శ్రీ కలిదిండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరుగుతుంది.

ఈ సందర్భంగా ఈ అసోసియేషన్ వారు ఏప్రిల్ 28వ తేదీ నిర్వహించిన 1961 సంవత్సర ఫిలిం బాలెట్ ఫలితాలు ప్రకటిస్తారు.

సభకు శ్రీ తుమ్మపాటి కుటుంబరావు (ఆంధ్రజ్యోతి) అధ్యక్షత వహించుతారు.

ఆంధ్ర ఫిలిం ఫాన్సు కార్యదర్శి శ్రీ వి. సుబ్బారావు, సినీ [illegible] శ్రీయుతులు, వి. రామ[illegible], [illegible] ఉపన్యసించుతారు.

దోపిడిదొంగ పుతోలా మరణం

భోపాల్, మే 5

చంబల్ ప్రాంతంలో [illegible] దొంగల ముఠాలో పాల్గొన్న దోపిడి దొంగ పుతోలా [illegible] పోలీసు కాల్పులలో మరణించాడు. ఈఘటన బింద్ జిల్లా, [illegible] గ్రామం వద్ద జరిగింది. పుతోలాను సజీవంగా గాని, నిర్జీవంగా గాని పట్టుకున్న వారికి ప్రభుత్వం వేలు రూపాయలు బహుమతి ప్రకటించింది. ఇతను గత పది సంవత్సరాలుగా పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు.

యాత్రీకుల సమాచార బ్యూరో

ఆదివారాలు పనిచేసే ఏర్పాటు

హైదరాబాద్, మే 6

ఆదివారాలనాడు యాత్రీకుల ప్రయాణానికి అడ్డంకి ఎక్కువగా వుంటున్నది కాబట్టి ఆదివారాలనాడు [illegible] యాత్రీకుల సమాచార బ్యూరో హైదరాబాద్ ఆఫీసులో సమాచార కేంద్రం తెరిచి వుంచాలని నిర్ణయించారు. మే 6వ తేదీనుంచి అన్ని ఆదివారాలలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమాచారం కావలసిన వారు 6050, 5216 నంబర్లలో ఒకదానికి ఫోను చేసి తెలుసుకోవచ్చు.

బులుదాస్‌గుప్త మృతి

ప్రముఖ ఫిలిం దర్శకుడు

కలకత్తా, మే 5

1961 లో బెంగాలీ చిత్రం "హిట్లర్ గోల్వినేమ్స్"కి సహాయ దర్శకత్వం వహించి ప్రధాన మంత్రి స్వర్ణపతకాన్ని పొందిన శ్రీ బులుదాస్‌గుప్త తెలంగాణాపూర్ [illegible] దుర్ఘటనలో చనిపోయారని [illegible] అందింది.

శ్రీ దాస్‌గుప్త భారతీయ యువకులపై ఒక ఫిలింతీస్తున్నారు.

ఒక గ్రామంలో [illegible] పూర్తిచేసుకుని తిరిగి వస్తుండగా, ఆయనపై పిడుగుపడి అక్కడికక్కడే ప్రాణాలను కోల్పోయారు.

పార్వతీపురంలో మే 1న రిక్షావారిహర్తాళ్

పార్వతీపురం, మే 2

శ్రీకాకుళంజిల్లా పార్వతీపురంలో రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన రిక్షాల సంపూర్ణ హర్తాళ్ జరిగింది. స్థానిక మున్సిపల్ కంట్రాక్టర్ బాపాకొండలరావు పెండో[illegible] అన్ని పన్నులు కట్టాలనీ, లేకుంటే, రిక్షాలను జప్తుచేయుస్తానని బెదిరించినందుకు నిరసనగా ఈ హర్తాళ్ జరిగింది. మున్సిపల్ కమిషనర్, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు మెమొరాండాలు యివ్వడం ఎవిధమైన సమాధానాలు కలుగజేయని యీ కంట్రాక్టరు దౌర్జన్యాలను తెలుపుతున్నారు.

చైనాతో సంప్రతింపులు

(1వ పేజీ తరువాయి)

లేదని ఖాదిర్ జవాబు చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద జిల్లాలో మత కలహాలేమీ జరగలేదని, తూర్పు పాకిస్తాన్ ఇంగ్లీషు పత్రిక 'పాకిస్తాన్ అబ్జర్వర్' మొన్న మూడవ తేదీన ప్రచురించిన వార్తను విలేకరులు ఖాదిర్ దృష్టికి తెచ్చి, ఆ జిల్లాలో మతకలహాలు జరిగినట్లు పాక్ అధికారులు ప్రకటించారే అని అడిగారు.

ఆ వార్త బదకలేదని అయితే ఆ జిల్లాలో మతకలహాలు జరిగాయని ఖాదర్ అన్నాడు.

మాల్దా బాద్ జిల్లాలోనూ, తూర్పుపాకిస్తాన్ లోని, [illegible] జరిగిన మతకలహాలలో ఎక్కాలమంది చనిపోయారనీ, ఘనమైనవిధంగా [illegible] లేవనీ ఖాదర్ అన్నాడు.

పాక్ జాతీయ శాసనసభకు జరిగిన ఎన్నికలలో మైనారిటీ హిందువులకు [illegible] ఎన్నిక కాలేదు. కొత్త రాజ్యాంగ చట్టంలో ఏదైనా లోపంవల్ల ఇలా జరిగిందా అని విలేకరులు అడిగారు.

రాజ్యాంగ చట్టానికి దీనితో సంబంధం లేదనీ, ఇదంతా అభ్యర్థులకూ ఓటర్లకూ సంబంధించిన విషయమనీ ఖాదర్ అన్నాడు.

తాత్కాలిక సంధి మాత్రమే

పాక్-చైనా సరిహద్దు సమస్యపై చైనా ప్రకటన

హాంకాంగ్, మే 5

పాకిస్తాన్ - చైనాల మధ్య సరిహద్దును నిర్ణయించడానికి చైనా అంగీకారం తెలిపింది. పాక్ చైనా ప్రకటన పెకింగ్‌లో చైనా విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ క్రింది పత్రికా ప్రకటన చేసిందని పెకింగ్ న్యూస్ ఏజెన్సీ తెలియజేస్తున్నది:

'కాశ్మీరు విషయమై భారత పాకిస్తాన్‌ల మధ్య ఒక పరిష్కారానికి వచ్చినప్పుడు, సంబంధిత రాజ్యాలు చైనాతో తిరిగి తాత్కాలిక ఒడంబడిక స్థానే శాశ్వత సరిహద్దు ఒడంబడిక చేసుకొనేందుకు సంప్రతింపులను ప్రారంభిస్తుంది.

కర్నూలు బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

కర్నూలు, మే 1

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ పిలుపు నందుకొని ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎదుట స్థానిక బ్యాంకులలోని ఉద్యోగులందరూ ఏప్రిల్ 27, 28 తేదీలలో మధ్యాహ్నం విశ్రాంతి సమయంలో, ఆ బ్యాంకులలో జరుగుతున్న అక్రమ ప్రమోషన్లను నిరసనగా ప్రదర్శనలు చేశారు.

హావళిగి గ్రామంలో శ్రీ వెంకన్నగారికి సన్మానం

హావళిగి, మే 2

అనంతపురంజిల్లా ఉరవకొండ నియోజక వర్గంలోని హావళిగి గ్రామంలో శాసనసభ్యులు శ్రీ జి. సి. వెంకన్న (సి పి ఐ) గారికి ఏప్రిల్ 29న సన్మానం చేయబడింది. శ్రీ వెంకప్పశెట్టి తదితరులు సన్మానపు ఏర్పాట్లను చేశారు. శ్రీ [illegible] వెంకటస్వామిగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ బి. శ్రీనివాసరెడ్డి స్వాగత పత్రం చదువుతూ హావళిగి గ్రామాన్ని విద్యుచ్ఛక్తి పథకం నుండి మినహాయించినందుకు ఆందోళనను తెలియచేస్తూ ఈ విషయంలో శాసనసభ్యులు తీవ్రకృషి సల్పాలనికోరారు.

తాలూకా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి రంగన్నగారు మాట్లాడుతూ రాబోయేకొద్ది యింకా గడ్డురోజులనీ, వచ్చే సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం 45 కోట్ల రూపాయల పన్నులను అదనంగా వేయబోతున్నదనీ, కాన ప్రజలు పన్నుల వ్యతిరేకోద్యమానికి తయారుకావాలని హెచ్చరించారు.

శ్రీ వెంకన్నగారు సమాధానమిస్తూ ప్రజా సమస్యల పరిష్కారము కొరకు తాను తీవ్రంగా కృషి చేస్తాననీ, అందుకు ప్రజల సంపూర్ణ సహకారంకూడా అవసరమనీ తెలిపారు.

గ్రంథావిష్కరణ

పర్చూరు, మే 1

బాపట్ల తాలూకా ఉప్పటూరులో శ్రీ బృందావనం రంగాచార్యులుగారిచే రచింపబడిన "ముత్యాలహారము" అనే గ్రంథాన్ని బాపట్ల దేవాదాయ ధర్మాదాయ శాఖ బాపట్ల అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె. వి. రంగనాథరావుగారు ఆవిష్కరించారు.

శ్రీ జమ్ములమడక మాధవరామశర్మగారు (ఎ. సి. కాలేజి గుంటూరు) గ్రంథాన్ని సభకు పరిచయం చేశారు.

ఎర్రగడ్డ...

ఎర్రగడ్డ కబేళాలలో పశువులను కోయడానికి ఒక షెడ్డు నిర్మించడానికి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనువారు పదమూడు వేల ఐదువందల రూపాయలు మంజూరు చేశారు.

హైస్కూలు హెడ్మాష్టరుకు పౌర సన్మానం

నందిగామ మే 1

నందిగామ పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులైన శ్రీ యస్. కృష్ణయ్యగారు ముప్పయి సంవత్సరాలు ఘనీయంగా ఉపాధ్యాయవృత్తి సలిపి పదవీ విరమణచేసే సందర్భంలో నందిగామ పంచాయతీ బోర్డు సభ్యులు నిన్న ఘనంగా సన్మానం జరిపారు. సభకు పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ కుంకిర సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. కమిటీ వారి తరఫున శ్రీ వేముల కేశవరావుగారు సన్మాన పత్రం చదివారు. శ్రీ పొన్నం బ్రహ్మయ్యగారు, కమిటీ తరఫున నూతన వస్త్రాలను బహూకరించారు. సభకు విచ్చేసిన ప్రముఖులు శ్రీ యస్. కృష్ణయ్యగారి గుణగణాలను, వారి పాండిత్యాన్ని, సాంఘిక సేవను సహృదయతను ప్రశంసిస్తూ అనేకులు ప్రముఖులు మాట్లాడారు. సన్మానితులు సముచితరీతిని సమాధానం యిచ్చారు.

గుంటూరుజిల్లా ఫ్యాక్టరీ కార్మికుల సమావేశం

మంగళగిరి, మే 1

గుంటూరుజిల్లా ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 30వ తేదీన శ్రీ [illegible] గారి అధ్యక్షతన జరిగింది. మంగళగిరి బ్రాంచి (ఉడ్ మిల్) యూనియన్ ఆరన్నయ్య? శ్రీ ఎ. శివరామకృష్ణయ్యగారు కార్మిక సంఘాల ఆవశ్యకతను గురించి మాట్లాడారు.

శ్రీ నాగులపాటి కృష్ణారావుగారి స్థానంలో శ్రీ శివరామకృష్ణయ్యగారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీ సయ్యద్ షా హుస్సేను గారిని ఎన్నుకొన్నారు. వారి స్థానంలో శ్రీ [illegible] గారిని ఎన్నుకొన్నారు.

కార్మికులు నిర్మాణాత్మకంగా నియమానుసారంగా పనిచేయడానికి అన్యతా, కర్తవ్యాల అధికారం [illegible] యిస్తాయి.

రు. 116 బహుమతి

ది 1-5-62న తెనాలి రైల్వేస్టేషన్లో నా ట్రంకుపెట్టి పోయింది. అందులో నాకు రావలసిన బాకీల పుస్తకములు, కొన్ని ప్రాంసరీనోట్లు, రికార్డు వున్నవి. దొరికినవారు క్రిందివారికి అందచేసిన రు 116/- బహుమతి యివ్వబడును.

నూకల గంగాశేషయ్య, కవిరిగి.

అడ్రస్: కందుకూరి శేషయ్య & సన్స్

హోల్ సేల్ క్లాత్ మర్చంట్సు,

గుడివాడవారివీధి విజయవాడ 1 లేక

బలివాడ గోవిందయ్యగారు,

గంగదేవి పేట, తెనాలి.

డాక్టర్‌గా నుండండి

ఇంటిలో విరామంగా కూర్చుని వుండేటప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతి చదువుకొని గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము వివరములకు వ్రాయండి

INDIA HOMOEOPATHIC COLLEGE

VAV JULLUNDURCITY.

టెండరు నోటీసు

పోలవరం తాలూకా పోలవరం పంచాయతీకు ఈ క్రింద సుదహరించిన R. C. C. రింగులు సప్లయి చేయుటను గురించి ది 16-5-62 మధ్యాహ్నం 4 గంటలకు సీలువేసిన టెండరులు ఎగ్జిక్యూటివ్ అధారిటీ తీసుకొనబడును అదే దినము 4½ గంటలకు టెండరుదారులసమక్షమున టెండరులు తెరువబడును

డయామీటరు	రింగు ఎత్తు	మొత్తం
4'	1' లేక 2'	70
3'	1'	10
		80

ఇతరా: ఇతర వివరములు [illegible] ఆఫీసు పనిగంటలలో తెలుసుకొనబడును

(సం.) ఎ రాధాకృష్ణ, బి ఎ

కార్యనిర్వాహణాధికారి,

పోలవరం పంచాయతీ

టెండరు ప్రకటన

కంకటపాలెం గ్రామ పంచాయతీ

యీ క్రింది పనులకు గాను ది 20-5-62 వ తేదీ సాయంత్రం 2 గంటల లోపు యీ పని గుత్తగా చేసినవారిచే టెండరు తీసుకొనబడును. పతి టెండరుతో పాటు డిపాజిట్ క్రింద కాలము [illegible] డిపాజిటు టెండరుతో నంగీకరించబడదు. రోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండరు [illegible] బడును. రేటు మొదలైన వివరములకు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

1. వరుస నెం	2. పని వివరము	3 రేటు మొత్తం	4 టెండరు డిపాజిట్టు
1	కంకటపాలెం గ్రామ పంచాయతీ చేరియాలోని అప్రోచ్ రోడ్డుకు, సిమెంటు, తారుతో రోడ్డు నిర్మాణము చేయుట	రు 10 000	రు. 500
2	కంకటపాలెం గ్రామపంచాయతీ చేరియాలోని [illegible], [illegible]నుంచి రోడ్డుకు సిమెంటు, తారుతో రోడ్డు నిర్మాణము చేయుట	రు 10,000	రు 500
3	కంకటపాలెం గ్రామపంచాయతీ చేరియాలోని (1) శివాలయము రోడ్డు, (2) [illegible] నుంచి [illegible] రోడ్డు, (3) [illegible] రోడ్డు, (4) వి. ఎన్స్ రోడ్డుకు సిమెంటు తారుతో రోడ్డు నిర్మాణము చేయుట.	రు 10,000	రు 500

ప్రెసిడెంటు.

కొనండి

గణేష్

డిలైట్ పంకాలు కొనండి

ఎక్కువ గాలి మరియు చిరకాలము పనిచేయును

2 సంవత్సరముల వరకు గ్యారంటీ కలదు

లభించు ప్రదేశములు:

1. జనరల్ కమ్మర్షియల్ కార్పొరేషన్ 7/3/663 రోడ్ నగర్ సికింద్రాబాద్-3
2. సన్‌రైజ్ ఎలక్ట్రికల్స్, కాన్వెంటువీధి విజయవాడ-1
3. శ్రీదుర్గా ఎలక్ట్రికల్ & జనరల్ ట్రేడింగ్ కంపెనీ. పార్కు రోడ్ విజయవాడ-1
4. శ్రీ మురళీ & కో. పార్కురోడ్, విజయవాడ
5. అన్నవరపు రామస్వామిరావు & బ్రదర్సు తెనాలి
6. సి. వి. హరిత & కో, కర్నూలు
7. దుర్గా స్టోర్సు కర్నూలు
8. ఇంటర్నేషనల్ ఇంజనీరింగు కంపెనీ అమలాపురం
9. శ్రీ అన్నపూర్ణ ఎలక్ట్రికల్ షాప్ మెయిన్ రోడ్ కొవ్వూరు
10. ది సెంట్రల్ ఎలక్ట్రిక్ కంపెనీ, సదివీధి, కాకినాడ
11. రావ్ ఎలక్ట్రికల్స్, సుభాష్‌రోడ్, కాకినాడ
12. శ్రీ వాణి వాచ్ ఎంపోరియం తుని
13. ఆర్ & ఆర్ ఎలక్ట్రికల్ కంపెనీ మెయిన్‌రోడ్, విజయనగరం
14. విజయ ఎలక్ట్రికల్ స్టోర్సు మంగళగిరి
15. డాక్టర్ ఎ. శ్రీరామారావు రాజోలు
16. మారుతి స్టోర్సు విశాఖపట్నం-1
17. రాయల్ రేడియోస్ హైదరాబాదు
18. దక్కన్ ఎలక్ట్రిక్ స్టోర్సు సుల్తాన్‌బజార్, హైదరాబాద్
19. శంకర్ ఎలక్ట్రిక్ కంపెనీ హైదరాబాద్

గణేష్ డిలైట్ పంకాలు

అత్యధికంగా కోరబడుచున్నవి

హెడ్డాఫీసు: గణేష్ ఫ్లోర్‌మిల్స్ కంపెనీ, లిమిటెడ్

2 తంబుచెట్టివీధి మద్రాసు-1

JWT GF - 2305

సంపాదకవర్గం మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు).

కొల్లిపర్తి రాజగోపాలరావు ఏలూరు ఆదమూడి? విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొల్లిపర్తి రాజగోపాలరావు.

వ్యవస్థాపక అధ్యక్షులు, విజయవాడ - 4